ANN తెలుగు

Follow: @ANNTELUGU

27-07-2025

# మహా పత్రిక

ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 233 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM






EDITORIAL సంపాదకీయం

# రేర్ మోడల్ రేవంత్

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఢిల్లీ పర్యటన కొత్త ఉత్సాహాన్నిచ్చింది. గత కొంతకాలంగా ప్రత్యర్థులు సంధించిన అనేక ప్రశ్నలకు ప్రచారానికి సమాధానమిచ్చింది. గత ఏడాదిన్నర కాలంగా ఎంతో దూకుడుగా పనిచేసిన సీఎం రేవంత్.. తెలంగాణపై ఇక తనదైన ముద్ర వేసేందుకు ప్రణాళికలు రచించారు. ఉమ్మడి జిల్లాల ప్రత్యేక అధికారులు పాలనలో కొత్త ముద్ర వేయనుండగా, బీసీ రిజర్వేషన్ల అంశంలో విపక్షాలను వ్యూహాత్మకంగా ఆత్మరక్షణ ధోరణిలోకి నెట్టారు. రాజకీయాల్లో ఆరోపణలు ప్రత్యారోపణలు సహజం అయినా బిసి రిజర్వేషన్ల అంశం ఎంత చాకచక్యంగా వ్యవహరించి స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహిస్తారని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వీటిపై స్పష్టమైన హామీనివ్వడంతో.. ఇక స్థానిక సమరానికి అడుగులు పడే వాతావరణం కనిపిస్తోంది. కులగణను ను రేర్ మోడల్ గా ముఖ్యమంత్రి రేవంత్ ప్రకటించడంతో.. ముఖ్యమంత్రి రేవంత్ ను కూడా ఢిల్లీ కాంగ్రెస్ నేతలు రేర్ మోడల్ అని ప్రశంసిస్తున్నారు.**

*- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సీఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ అనాలసిస్*



కంది రామచంద్రారెడ్డి
వీకెండ్ అనాలసిస్



కులగణన.. బీసీ రిజర్వేషన్ల అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూకుడును అధిష్టానం గుర్తించింది. క్షేత్రస్థాయిలో గత ఏడాదిన్నరకాలంగా రాహుల్ అపాయింట్ మెంట్ దొరకడం లేదంటూ చేసిన ప్రచారానికి రాహుల్ గాంధే చెక్ చెప్పడంతో పాటు రేవంత్ ఘనత దేశానికే మార్గదర్శిగా పేర్కొన్నారు. అంచనాలకు మించి పని చేశారంటూ కితాబిచ్చారు. హైకమాండ్ ఆశిస్తున్న దేంటో అర్థమైనా.. బయట జరుగుతున్న ప్రచారంతో మానసికంగా ఇబ్బందులు పడ్డ తెలంగాణ కాంగ్రెస్ నేతలకు ఢిల్లీ టూర్ ఫుల్ జోష్ నిచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ కైతే ఇది డబుల్ ధమాకానే. హైకమాండ్ ప్రశంసలతో ఇక పాలనపై మరింత పట్టు బిగించేలా రేవంత్ దూకుడుగా ముందుకెళ్తారని భావిస్తున్నారు. రాహుల్ తో తన సంబంధాలు ఎలా ఉన్నాయనే దానిపై ఢిల్లీ మీటింగ్ ద్వారా రేవంత్ దృశ్యం చూపించారు. ఈ అంశాన్ని పెద్దగా చేసి రాజకీయంగా లబ్దిపొందాలని ప్రయత్నం చేసిన ప్రత్యర్థి పార్టీలకు ఢిల్లీ మీటింగ్ ఆ అవకాశంపోగొట్టింది. ఇపుడు ప్రత్యర్థి పార్టీలు కొత్త అంశం వెతుక్కోవల్సిందే. కులగణన సర్వే అంశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ హైకమాండ్ వద్ద మైలేజీ పెంచింది. భారత్ జోడో యాత్రలో కులగణన సర్వే గురించి రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో దానిని పునరుద్ఘాటించారు. ఆ మేరకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కులగణన చేశారు. ఈ విషయమై రేవంత్ పై ఒత్తిడి తెచ్చినట్టు రాహుల్ గాంధీ గుర్తు చేశారు. కులగణనకు సంబంధించి 88 కోట్ల పేజీల డేటా ఉందని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇదే ఇపుడు తెలంగాణ కాంగ్రెస్ ను ఢిల్లీలో ప్రత్యేకంగా నిలిపింది.

జిల్లాల్లో పరిపాలనపై మరింత పట్టుబిగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా ఉమ్మడి జిల్లాల వారీగా స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. కలెక్టర్లపై సూపర్ కలెక్టర్ల తరహాలో జిల్లా పరిణామాలపై సీఎంవోకు, సీఎస్ కు నేరుగా సమాచారమందించడంతో పాటు జిల్లాలను చక్కదిద్దేయజ్ఞం చేపడుతారు. జిల్లాలపై మంత్రులు, ఎమ్మెల్యేల ఆధిపత్యం ఉండగా, ఈ స్పెషల్ ఆఫీసర్ల ద్వారా సీఎంవో పట్టుబిగించనుంది. కాంగ్రెస్ హామీనిచ్చిన బీసీ రిజర్వేషన్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్డినెన్స్ తేవడంతో పాటు జాతీయస్థాయిలోనూ వాణిని బలంగా వినిపించారు. 50శాతం పరిమితిని తాము కేంద్రంలో అధికారంలోకి వస్తే ఎత్తేస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారు. 9వ షెడ్యూల్ లో చేర్చడం కేంద్ర ప్రభుత్వ పని కాగా, తాము చేయబోమని బిజెపి తేల్చిచెప్పింది. దీంతో క్షేత్రస్థాయిలో బిజెపిని, కేంద్రప్రభుత్వాన్నిటార్గెట్ చేసి ఎన్నికలకు వెళ్ళే అవకాశం కాంగ్రెస్ కు దక్కింది. 42శాతం అధికారికంగా సాధ్యం కాకుంటే పార్టీ పరంగా 42శాతం ఇద్దామని గతంలో ప్రతిపాదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దానిని అమలుచేసే అవకాశం ఉంది.

భారతదేశంలో సంతానోత్పత్తి రేటు 2.0 కంటే తక్కువగా ఉంది, ఇది జనాభా పెరుగుదల స్థిరీకరణను సూచిస్తుంది. 2050 నాటికి భారత్ జనాభాలో వృద్ధుల సంఖ్య పెరుగుతుందని అంచనా. ఇది ఆర్థిక, సామాజిక వ్యవస్థలపై ఒత్తిడిని కలిగిస్తుంది, ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ, పెన్షన్ వ్యవస్థలలో. . ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి తగ్గుతున్న నేపథ్యంలో, భారత్ తన యువ జనాభాను నైపుణ్య శిక్షణ, ఉపాధి ద్వారా బలోపేతం చేయాలి. భారతదేశం శక్తే యువత. యువ భారతమే దేశ పురోగమనానికి సంకేతం. ఇంతింతై వటుండితై అన్నట్లు ఎదగాలంటే యువత ఎక్కువగా ఉండటం దేశాభివృద్ధికి అనుకూలం. వారిని అన్ని రంగాల్లో సద్వినియోగం చేసుకుంటే దేశ ప్రగతికి ఢోకా ఉండదు. దేశ జనాభాలో 60 ఏళ్లు పైబడినవారు 1114% ఉన్నారు. అది 2050 నాటికి 20% పెరగొచ్చని గణాంకాలు చెబుతున్నాయి. అంటే మరో పాతికేళ్లలో వృద్ధుల జనాభా దాదాపు 3034 కోట్లకు పెరిగే అవకాశం ఉంది. ఇప్పుడున్న యువతే 2050 నాటికి వృద్ధులుగా మారుతారన్న మాట. ఈ లెక్కన ప్రపంచంలో యువ దేశంగా ఉన్న భారత్ మున్ముందు వృద్ధ జనాభాకు చిరునామా మారునుంది. కేంద్ర గణాంకాల శాఖ విడుదల చేసిన ఉమెన్ అండ్ మెన్ ఇన్ ఇండియా 2024 నివేదిక ప్రకారం జనాభా పెరుగుదల వార్షిక సగటు వృద్ధిరేటు కొన్నేళ్లుగా తగ్గుతోంది. 1971లో గరిష్ఠంగా 2.2%గా నమోదైన జననాల రేటు 2036 నాటికల్లా 0.58% పడిపోయేలా కనిపిస్తోంది.

ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి రేటు తగ్గుతోంది, ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాల్లో. భారత్‌లోనూ ఈ ధోరణి కనిపిస్తోంది, ఇది జనాభా వృద్ధాప్యం, శ్రామిక శక్తి కొరత వంటి సమస్యలకు దారితీస్తుంది. ఇది "ప్రమాద ఘంటికలు" మోగిస్తోంది, కానీ సమస్యను ఎదుర్కొనేందుకు విధానాలు అవసరం. భారత్‌లో ఈ సమస్య ఇంకా తీవ్రంగా లేనప్పటికీ, దీర్ఘకాలిక ప్రణాళిక కీలకం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి అభివృద్ధి, ఆర్థిక సంస్కరణలు, టెక్నాలజీ ఆధారిత పాలనపై దృష్టి సాధించారు. చంద్రబాబు వ్యూహ చతురుడు. దార్శనికుడు. ఆర్థిక క్రమశిక్షణ, పెట్టుబడుల ఆకర్షణలో. అయితే, చంద్రబాబు దేశంలోనే మోడల్ . తగ్గుతున్న జనాభాపై తరచూ ఆందోళన వ్యక్తం చేస్తున్న చంద్రబాబు ఇపుడు మూడోబిడ్డను కంటే 50వేలు లేదా లక్ష ప్రోత్సాహకం ప్రకటించాలన్న యోచనలో ఉన్నారు. సంపద పెరుగుతున్న క్రమంలో వీటిని అనుభవించే కొనసాగించే మానవవనరులు కూడా పెరగాలన్నది చంద్రబాబు సంకల్పం. పాతికేళ్ళ విజన్ ను చంద్రబాబు ముందుకు తీసుకెళ్తున్నారు. దేధంలో మరే రాష్ట్రంలోనూ జనాభా పెరుగుదల అవసరాన్ని ఇంత గట్టిగా నొక్కి చెప్పడం లేదు. అమెరికా, చైనా సహా అన్ని దేశాలు కూడా జనాభా తగ్గుదలతో ఇబ్బందులు పడుతున్నాయి. సంపన్న పశ్చిమ యూరప్ దేశాల మాదిరిగానే అమెరికాలో కూడా 2024లో సంతానోత్పత్తి రేటు 1.6కన్నా దిగువకు పడిపోయింది. గత రెండుదశాబ్దాలుగా జనాభా క్రమంగా తగ్గిపోయింది.

రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
74369 39999

# బలహీన ప్రతిపక్షంగా బీఆర్ఎస్



తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దకాలం పాటు తిరుగులేని శక్తిగా వెలుగొందిన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ, 2023 అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఈ పతనం కేవలం ఎన్నికల ఓటమితోనే ఆగకుండా, పార్టీ భవిష్యత్‌పై తీవ్ర సందేహాలను రేకెత్తిస్తోంది. రాష్ట్ర రాజకీయాల్లో తమకు తిరుగులేదని భావించిన బీఆర్ఎస్, అనూహ్యంగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైంది. అసెంబ్లీ ఎన్నికల పరాజయం నుంచి కోలుకోకముందే, 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోవడం పార్టీకి పెద్ద షాక్ తగిలింది. వరుస పరాజయంతో బీఆర్ఎస్ ఎంతటి అంతర్గత బలహీనతను ఎదుర్కొంటోందో స్పష్టం అవుతోంది. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులన్నీ అవకతవకలకు, అవినీతికి నిలయంగా ఉన్నాయని ప్రస్తుతం ఆరోపణలు. రాష్ట్ర, కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఏసీబీ , ఈడీ, సిట్ వంటివి గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో జరిగిన ప్రాజెక్టులు, నిర్ణయాలపై విచారణలు జరుపుతున్నాయి. ఇది బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగం చేసిందని, భారీ ఎత్తున అవినీతికి పాల్పడిందని బహిర్గతం చేస్తోంది. ఈ అవినీతి ఆరోపణలు, దర్యాప్తు సంస్థల విచారణలు బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని, వ్యతిరేకతను పెంచుతున్నాయని స్పష్టమవుతోంది. "దశాబ్దకాలం తమను పాలించిన పార్టీ అవినీతిమయం" అనే భావన ప్రజల్లో బలంగా నాటుకుపోతోంది.

కేసీఆర్ మనస పుత్రిక అయిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల ప్లానింగ్, బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడం, డిజైన్ లోపాలు, నాణ్యత లోపాలు, అవినీతిపై జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఒక జ్యుడిషియల్ కమిషన్‌ను విచారణ చేస్తుంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కూడా కమిషన్ ముందు హాజరు అయ్యారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులు, న్యాయమూర్తులు, వ్యాపారవేత్తలు, మీడియా ప్రతినిధుల ఫోన్లను అక్రమంగా ట్యాపింగ్‌పై ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (SIT) ఏర్పాటు చేసింది. మాజీ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (SIB)లో ఉన్న ప్రణీత్‌రావు, భుజంగరావులను అరెస్టు చేసి రిమాండ్ చేయగా, చీఫ్ టి. ప్రభాకర్ రావుతో సహా పలువురు పోలీసు అధికారులను విచారణ చేస్తుంది. అదే విధంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈ కార్ రేస్ నిర్వహణలో నిధుల దుర్వినియోగం, ఫెమా (FEMA) నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని ఏసీబీ కేసు నమోదు చేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారించింది. నిధుల బదిలీ, ఒప్పందాలు, నిబంధనల అతిక్రమణలపై ప్రశ్నలు సంధించారు. అంతే కాకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ పథకంలో భారీ అవినీతి, దాదాపు రూ. 700 కోట్ల మేర మనీలాండరింగ్ ఏసీబీ ఈ కేసులో ప్రాథమిక విచారణ చేపట్టింది, ఆ తర్వాత కేసును ఈడీకి అప్పగించింది. మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ECIR) నమోదు చేసి విచారణ చేసి, ఈ కుంభకోణంలో పలువురు అధికారుల అరెస్టులు చేసింది.

ఈ వరుస పరాజయాలు, తీవ్రమైన అవినీతి ఆరోపణలు, నాయకత్వ లోపంతో బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుతం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ఆ పార్టీ పోటీ చేస్తుందా లేదా అనే సందేహాలు వ్యక్తమవుతుంది. ఒకప్పుడు తిరుగులేని శక్తిగా వెలుగొందిన బీఆర్ఎస్, తన ఉనికినే నిలబెట్టుకోవడానికి తీవ్రంగా పోరాడాల్సిన పరిస్థితి నెలకొంది. తెలంగాణ రాష్ట్రంలో బలమైన, బాధ్యతాయుతమైన ప్రతిపక్షం లేకపోవడం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షం పాత్ర అత్యంత కీలకం. ఇది ప్రభుత్వ విధానాలను, నిర్ణయాలను నిశితంగా పరిశీలించి, ప్రజా ప్రయోజనాలకు విఘాతం కలిగే విషయాలను ప్రశ్నించాలి. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ లోపాలను ఎత్తిచూపి, ప్రజల తరఫున నిలబడాలి. సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా చేరని పక్షంలో, లేదా అవినీతి చోటు చేసుకున్నప్పుడు, వాటిని వెలుగులోకి తెచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చడంలో విఫలమైతే, వాటిని ఎండగట్టి ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలి. అయితే, తెలంగాణలో ప్రస్తుత రాజకీయ వాతావరణం అందుకు భిన్నంగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలైన మహాలక్ష్మి, చేయూత, గృహలక్ష్మి వంటి పథకాలను దశల వారీగా అమలు చేసుకుంటూ పోతుంది. దీంతో, ప్రతిపక్షాలకు ప్రజల సమస్యల ఆధారంగా ప్రభుత్వాన్ని విమర్శించే అవకాశం లేకుండా పోయింది. ఈ తరుణంలో, ప్రతిపక్ష పార్టీలు ప్రజా సమస్యలపై దృష్టి సారించకుండా, కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత (2014 నుండి 2023 వరకు), కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస్) పార్టీ దాదాపు దశాబ్దకాలం పాటు పరిపాలించింది. ఈ పదేళ్ల పాలనలో, పార్టీ నిరంకుశ పోకడలు, ఏకపక్ష నిర్ణయాలు, ప్రతిపక్షాలను అణచివేయడం వంటి ఆరోపణలను ఎదుర్కొన్నారు.

తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్‌కు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఉంది. రాజకీయ వ్యూహాలు, ప్రజా నాడి పట్టుకోవడం వంటివి ఆయనకు బాగా తెలుసు అనడంలో సందేహం లేదు. కేసీఆర్ ఒక దశాబ్దానికి పైగా తెలంగాణ ఉద్యమాన్నినడిపించారు. అంతటి రాజకీయ అనుభవం, వ్యూహాత్మక దక్షత ఉన్నప్పటికీ, ఆయన పాలనలో నియంతృత్వ పోకడలు ప్రదర్శించి, చివరికి ప్రజా వ్యతిరేకతను కూడగట్టుకున్నారు. దశాబ్దకాలంగా తిరుగులేని శక్తిగా ఉన్న బీఆర్ఎస్ పతనానికి కేసీఆర్ పాలనలో ఉన్న లోపాలు, నియంతృత్వ పోకడలు ఒక కారణం అయితే, మరోక కారణం కాంగ్రెస్ వ్యూహాత్మక ప్రచారం కూడా దోహదపడింది. కాంగ్రెస్ కేవలం విమర్శలకు పరిమితం కాకుండా, ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా హామీలు ఇచ్చింది. ప్రణాళికాబద్ధంగా ప్రచారం నిర్వహించింది. కాంగ్రెస్ నాయకులు ప్రజల సమస్యలను గుర్తించి, వాటిపై పోరాటం చేశారు. ఇది ప్రజలకు తమ సమస్యలపై దృష్టి సారించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని నమ్మకం కలిగించారు. ఆరు గ్యారంటీలు ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించే ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పవచ్చు. ఈ కారణంగానే 2023 తెలంగాణ ఎన్నికల ఫలితాలను బహుళ కారకాల ఫలితంగా చూశాం. ఒకవైపు బీఆర్ఎస్ పాలనపై వ్యతిరేకత, మరోవైపు కాంగ్రెస్ వ్యూహాత్మక ప్రణాళిక, ప్రజా సమస్యలపై దృష్టి, మరియు ఆకర్షణీయమైన, విశ్వసనీయమైన హామీలు ఈ అనూహ్య విజయానికి దారి తీశాయని చెప్పవచ్చు.

కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు ఉమ్మడి రాష్ట్రంలో ఒకప్పుడు బలమైన శక్తిగా ఉన్న టీడీపీని తెలంగాణలో పూర్తిగా నిర్వీర్యం చేసి తెలంగాణ రాజకీయాల్లో టీడీపీ ప్రభావాన్ని పూర్తిగా తగ్గించి, టీడీపీని తెలంగాణకు వ్యతిరేకంగా చిత్రీకరించి తెలంగాణ ఉద్యమ సెంటిమెంట్‌ను ఉపయోగించుకున్నారు. టీడీపీ బలహీనపడటం ద్వారా, రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షం లేకుండా చేసి, బీఆర్ఎస్ ఏకఛత్రాధిపత్యాన్ని కొనసాగించాలనే ఆలోచనతో టీడీపీ నాయకులను బీఆర్ఎస్‌లోకి చేర్చుకోవడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రెండుసార్లు, విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడును దుర్భాషలాడుతూ, టీడీపీ కార్యకర్తలను భయభ్రంతులకు గురయ్యే విధంగా వ్యవహరించారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో ప్రాంతీయ పార్టీల కూటమిని ఏర్పాటు చేయాలనే కేసీఆర్ ప్రయత్నాలు, జగన్‌కు మద్దతు పలకడంతో కఠిన వైఖరి రెండు తెలుగు రాష్ట్రాల్లో టీడీపీని రాజకీయంగా దెబ్బతీసే కుట్రలో భాగంగా 2019 ఎన్నికలలో వైసీపీ పార్టీకి పరోక్షంగా మద్దతు ఇచ్చి, ఆ పార్టీ విజయానికి సహకరించారు కేసీఆర్. ఇది తెలంగాణలో బీఆర్ఎస్ ఏకఛత్రాధిపత్యాన్ని కొనసాగించడానికి, భవిష్యత్తులో తనకు పోటీ లేకుండా చేసుకోవడానికి కేసీఆర్ చేసిన ప్రయత్నంగా కనిపిస్తుంది. అందులో భాగంగానే జాతీయ నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకోవడం ద్వారా రాష్ట్ర స్థాయిలోని కాంగ్రెస్ నాయకత్వాన్ని బలహీనపరచవచ్చని కేసీఆర్ వ్యూహం రచించారు. అయితే... టీడీపీ నుంచి కాంగ్రెస్‌లో చేరి, తెలంగాణలో కీలక నాయకుడిగా, టీపీసీసీ అధ్యక్షులుగా ఎదిగిన రేవంత్ రెడ్డిని కేసీఆర్ ప్రధాన లక్ష్యంగా చేసుకున్నారు. రేవంత్ రెడ్డి ఎదుగుదల బీఆర్ఎస్‌కు తీవ్రమైన సవాల్‌గా మారింది. రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకోవడం వెనుక తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని పూర్తిగా లేకుండా చేయాలనే విస్తృత కుట్ర చేశారు. ఒక బలమైన ప్రతిపక్షం లేకుండా తన అధికారాన్ని సుస్థిరం చేసుకోవాలనే కేసీఆర్ వ్యూహం 2023 ఎన్నికల్లో రేవంత్ రెడ్డి భగ్నం చేశారు.

అయితే, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనూహ్య విజయం సాధించడంతో బీఆర్ఎస్ ప్రతిపక్షంలోకి వచ్చింది. అధికారంలో ఉన్నప్పుడు చూపిన దూకుడు, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, ప్రజల పక్షాన నిలబడే తత్వం ప్రతిపక్షంలో కొరవడ్డాయని విశ్లేషకులు భావిస్తున్నారు. బీఆర్ఎస్ కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం అయింది. గతంలో తమ పాలనలో ఎదురైన విమర్శలను, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నా సరిదిద్దుకోలేకపోవడం పార్టీ నాయకత్వానికి, కార్యకర్తలకు నిరాశను కలిగిస్తోంది. అనేకమంది నాయకులు పార్టీని వీడి అధికార కాంగ్రెస్‌లో చేరడం, పార్టీకి మరింత బలహీనతను చేకూర్చింది. ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ తన ప్రాభవాన్ని కోల్పోయినట్లు కనిపిస్తోంది. బలమైన ప్రతిపక్షం లేకపోవడం అనేది ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. ప్రభుత్వ పనితీరుపై నిఘా కొరవడి, పారదర్శకత, జవాబుదారీతనం తగ్గడానికి దారితీస్తుంది. నియంతృత్వ పాలనలో ఉన్నప్పుడు ప్రతిపక్షాన్ని అణచివేసిన బీఆర్ఎస్, ఇప్పుడు అదే పరిస్థితిని ప్రతిపక్షంలో ఎదుర్కొంటోందని కొందరు విశ్లేషకులు ఎద్దేవా చేస్తున్నారు. బీఆర్ఎస్ తన గత వైభవాన్ని తిరిగి పొందాలంటే, రాజకీయ విమర్శలకు మించి ప్రజా సమస్యలపై దృష్టి సారించి, ప్రజల విశ్వాసాన్ని తిరిగి చూరగొనాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో, తెలంగాణ రాజకీయాల్లో దాని పాత్ర మరింత బలహీనపడే ప్రమాదం ఉంది. తెలంగాణలో ప్రస్తుతం బలమైన, బాధ్యతాయుతమైన ప్రతిపక్షం కనిపించడం లేదు. సాధారణంగా, ప్రతిపక్షం అనేది ప్రజాస్వామ్యంలో ఒక కీలక పాత్ర పోషిస్తుంది. ప్రభుత్వ పనితీరును నిశితంగా పరిశీలించి, లోపాలను ఎత్తిచూపి, ప్రజల తరఫున గళమెత్తాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరకపోతే లేదా అవినీతి జరిగితే, వాటిని ప్రజల దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతిపక్షానిదే. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దశల వారీగా ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ పోతుండడంతో ప్రతిపక్షాలకు నిర్మాణాత్మక విమర్శలకు అవకాశం దొరకడం లేదు. ప్రతిపక్షాలు ప్రభుత్వానికి ప్రశ్నించే అవకాశం లేకుండా పోతుంది.

ప్రతిపక్షం రెండు వర్గాలుగా చీలిపోయి, కేవలం రాజకీయ బురద చల్లే ప్రయత్నాలకు పరిమితమవుతోందనే విమర్శలు కూడా ఉన్నాయి. ఇది ప్రజల దృష్టిని ప్రధాన సమస్యల నుండి దూరం చేస్తోందని, తద్వారా పారదర్శకత, జవాబుదారీతనం కొరవడుతున్నాయని రాజకీయ పరిశీలకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బలమైన ప్రతిపక్షం లేకపోవడం దీర్ఘకాలంలో ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. ప్రభుత్వ పనితీరుపై నిఘా లేకపోతే, పాలనలో లోపాలు చోటుచేసుకునే అవకాశం ఉంది. ప్రజా సమస్యలు పరిష్కారం కాకుండా పోవచ్చు. కాబట్టి, ప్రతిపక్షాలు కేవలం రాజకీయ విమర్శలకు పరిమితం కాకుండా, ప్రజల గొంతుకగా నిలిచి, నిర్మాణాత్మక సూచనలు చేస్తూ, ప్రభుత్వాన్ని సరైన మార్గంలో నడిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో, తెలంగాణలో ప్రజాస్వామ్యం మరింత బలహీనపడే ప్రమాదం ఉందని హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేతగా, ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ను ఎన్నుకున్నారు. కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుండా, ప్రజా సమస్యలను సభలో ప్రస్తావించకుండా ఉంటే, అది ప్రతిపక్ష పాత్రను నిర్వర్తించడంలో వైఫల్యం చెందినట్లే భావించాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ సభలో లేకపోవడం, ప్రజా సమస్యలను లేవనెత్తకపోవడం ప్రతిపక్షం తన విధిని నిర్వర్తించనప్పుడు, ప్రభుత్వంపై నిఘా లేనప్పుడు, ఆ లోపాన్ని ప్రభుత్వ పథకాలు బాగా అమలవుతున్నాయిని బావించాల లేక కేసీఆర్ గత పదేళ్ల పాలనలో అనుసరించిన 'ఒకే పార్టీ ఆధిపత్యం' అనే రాజకీయ ప్రత్యర్థులను పూర్తిగా నిర్వీర్యం చేయడం ద్వారా తన అధికారాన్ని పదిలం చేసుకోవాలని భావిస్తున్నారో అనేది అర్థంకాని ప్రశ్న.



- పాతులోతు పాండు నాయక్
9885333196

## నా ఓటమి కోసం పనిచేసినోళ్ల తోకలు కత్తిరించాలి

- నన్ను ఓడించాలని మా పార్టీ నాయకులే ప్రయత్నించారు
- నా దగ్గర ఆధారాలున్నాయి.. కాదని రాముడి మీద ఒట్టేస్తారా?
- బీజేపీ ఎంపీ డీకే అరుణ సంచలన వ్యాఖ్యలు



04

## కిషన్ రెడ్డి.. ముందు నీ పదవికి రాజీనామా చెయ్!

- ఆ పదవి అరవింద్, ఈటల, ఆర్ కృష్ణయ్యలకు ఇవ్వు
- అప్పుడు మా పార్టీ గురించి మాట్లాడు: మంత్రి పొన్నం ప్రభాకర్
- రామచందర్‌రావు కరుడుగట్టిన బలహీనవర్గాల వ్యతిరేకి అంటూ ఫైర్
- సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ ఛాంపియన్ అని వ్యాఖ్య



04

## పదోన్నతులకు పచ్చజెండా

- టీచర్లకు రాష్ట్ర సర్కార్ తీపి కబురు
- సంబంధిత ఫైల్స్‌పై సీఎం రేవంత్ సంతకాలు
- రెండు రోజుల్లో ప్రకటన విడుదలయ్యే అవకాశం




04

Follow: @ANNTELUGU

27-07-2025

ann తెలుగు

# మహా పత్రిక

ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 233 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



కంది రామచంద్రారెడ్డి
వీకెండ్ అనాలసిస్

## రేర్ మోడల్ రేవంత్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఢిల్లీ పర్యటన కొత్త ఉత్సాహాన్నిచ్చింది. గత కొంతకాలంగా ప్రత్యర్థులు సంధించిన అనేక ప్రశ్నలకు ప్రచారానికి సమాధానమిచ్చింది. గత ఏడాదిన్నర కాలంగా ఎంతో దూకుడుగా పనిచేసిన సీఎం రేవంత్.. తెలంగాణపై ఇక తనదైన ముద్ర వేసేందుకు ప్రణాళికలు రచించారు. ఉమ్మడి జిల్లాల ప్రత్యేక అధికారులు పాలనలో కొత్త ముద్ర వేయనుండగా, బీసీ రిజర్వేషన్ల అంశంలో విపక్షాలను వ్యూహాత్మకంగా ఆత్మరక్షణ ధోరణిలోకి నెట్టారు. రాజకీయాల్లో ఆరోపణలు ప్రత్యారోపణలు సహజం అయినా బీసి రిజర్వేషన్ల అంశం ఎంత చాకచక్యంగా వ్యవహరించి స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహిస్తారని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వీటిపై స్పష్టమైన హామీనివ్వడంతో.. ఇక స్థానిక సమరానికి అడుగులు పడే వాతావరణం కనిపిస్తోంది. కులగణను ను రేర్ మోడల్ గా ముఖ్యమంత్రి రేవంత్ ప్రకటించడంతో.. ముఖ్యమంత్రి రేవంత్ ను కూడా ఢిల్లీ కాంగ్రెస్ నేతలు రేర్ మోడల్ అని ప్రశంసిస్తున్నారు.

**- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సిఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ ఎనాలసిస్**

ఎడిటోరియల్ పేజీ 2లో

SRI GOLD
TRUSTED GOLD BUYERS

**బంగారం ధరలు**

| | |
|---|---|
| 24 క్యారెట్ | 99,930 |
| 22 క్యారెట్ | 91,600 |
| సిల్వర్ (కేజీ) | 1,16,000 |





## తెరపైకి స్విగ్గీ పాలిటిక్స్

### ఐడియాలజీ పాలిటిక్స్ కనుమరుగు

- దేశ రాజకీయాల్లో ధన ప్రభావం కూడా తగ్గాలి
- పొలిటికల్ మేనేజ్‌మెంట్లు, మేనేజర్స్ ఎక్కువయ్యారు
- ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకర పరిణామం: సీఎం రేవంత్
- జైపాల్ రెడ్డి లేకుంటే తెలంగాణ వచ్చేది కాదు
- పీవీ నరసింహారావు తర్వాత అంత పేరు తెచ్చుకున్నది ఆయనే
- జైపాల్‌రెడ్డి మెమోరియల్ అవార్డు ప్రదానోత్సవంలో పాల్గొన్న సీఎం

**హైదరాబాద్, మహా:** దేశ రాజకీయాల్లో ధన ప్రభావం పెరిగి ప్రజాస్వామిక స్ఫూర్తికి ప్రమాదకర పరిస్థితులు తలెత్తుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ధన ప్రభావం తగ్గి విలువలతో కూడిన సిద్ధాంతపరమైన రాజకీయాలు ఉండాలని చెప్పారు. ఈనాడు సిద్ధాంతపరమైన రాజకీయాలు కాకుండా ఎవరెంత వేగంగా డెలివరీ చేస్తారన్న 'స్విగ్గీ పాలిటిక్స్' తెరమీదకొచ్చాయని, ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకర పరిణామమని అన్నారు. హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ, ఐసీఎఫ్ఏఐ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ పార్లమెంటేరియన్ స్వర్గీయ ఎస్. జైపాల్ రెడ్డి పేరిట నెలకొల్పిన స్మారక అవార్డును ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రముఖ రచయిత

మిగతా 4లో



## వరంగల్.. సెకండ్ క్యాపిటల్

**హైదరాబాద్, మహా:** చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సచివాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జీ మంత్రిగా ఉమ్మడి జిల్లా మంత్రులు, ముఖ్యమంత్రి సలహాదారు, ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు, జిల్లాల అధికారులతో కలిసి వరంగల్ నగర అభివృద్ధి, వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్‌టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్ రింగ్ రోడ్డు, రైల్వే తదితర అంశాలపై పొంగులేటి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.




## సర్కార్ బడుల్లో చదివితే సైకిల్

### ఈ సైకిల్ నరేంద్ర మోదీ గిఫ్ట్

త్వరలోనే 'మోదీ కిట్స్' అందిస్తా.. పొన్నం స్టీల్ బ్యాంక్ అభినందనీయం
ఈ పార్లమెంట్ పరిధిలో రాజకీయాలు చేయ.. అభివృద్ధే ముఖ్యం
హుస్నాబాద్ లో సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్

04

## అన్నా.. కాపాడండి అన్నా

- ప్రాణాలు పోయే ముందు బీటెక్ విద్యార్థిని నరకయాతన
- కంటతడి పెట్టించిన ఘటన

04

## దమ్ముంటే చర్చకు రా..

### నీ జాతకమంతా బయటపెడతా

కవితను వదిలేస్తే బీజేపీలో విలీనం చేస్తామని ప్రతిపాదించలేదా?
కవిత జైల్లో ఉన్న సమయంలో ఢిల్లీలోని నా ఇంటికి రాలేదా?
కేటీఆర్ పై బీజేపీ ఎంపీ సీఎం రమేష్ ఫైర్

**అనకాపల్లి, మహా :** తెలంగాణ మాజీమంత్రి కేటీఆర్ తనపై చేసిన ఆరోపణలపై మీడియా ముందు బహిరంగ చర్చకి రావాలని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ సవాల్ విసిరారు. తెలంగాణలో తనకు సీఎం రేవంత్‌రెడ్డి రూ.1650 కోట్లతో నామినేషన్ వర్క్ ఇచ్చారని అవగాహన లేకుండా కేటీఆర్ మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. శనివారం అనకాపల్లి జిల్లాలో ఎంపీ సీఎం రమేష్ మీడియాతో మాట్లాడారు.

మిగతా 4లో



**స్టాక్ మార్కెట్**

| | |
|---|---|
| సెన్సెక్స్ | 81,463.09 |
| నిఫ్టీ | 24,837 |

**ఈరోజు చికెన్ ధరలు**

1 కేజీ రిటైల్ ధర

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 180 | 220 | 230 |

హోల్ సేల్ ధర

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 160 | 200 | 210 |

**ఈరోజు గుడ్డు ధరలు**

ఎన్ఈసీసీ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| 4.25 | 127.5 |

హోల్ సేల్ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| 4.8 | 127.5 |

రిటైల్ గుడ్డు ధర


| 1 పీస్ | ట్రే |
|---|---|
| 4.51 | 135.15 |

## నీ సవాల్ స్వీకరిస్తున్నా..

### సీఎం రమేష్‌కు కేటీఆర్ కౌంటర్

**హైదరాబాద్, మహా:** బీఆర్ఎస్‌ను బీజేపీలోకి విలీనం చేసే అంశాన్ని డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా తెరపైకి తెస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సీఎం రమేష్ చేసిన సవాల్ ను స్వీకరిస్తున్నట్లుగా ఎక్స్ వేదికగా తెలిపారు. బీఆర్ఎస్ తెలంగాణ కోసం పుట్టిన పార్టీ అని, దాని విలీనం అనే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తాము ఇరకాటంలో పడిన ప్రతిసారి, ఇటు కాంగ్రెస్, అటు బీజేపీ ఈ పనికి రాని చెత్త అంశాన్ని తెరపైకి తెచ్చి తెలంగాణ ప్రజలను కన్ ఫ్యూజ్ చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. సీఎం రమేష్, సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి వస్తే చర్చలకు తాను సిద్ధమని ప్రకటించారు. సీఎం రమేష్, సీఎం రేవంత్ ఇద్దరూ కలిసి వస్తే.. హెచ్ సీయూ రూ. 10000 కోట్ల స్కాం పైనా..రూ. 1660 కోట్ల రోడ్ కాంట్రాక్ట్

మిగతా 4లో



## సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్

కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో సందడి
హాజరైన నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, తరలివచ్చిన జనం

05



# తెరపైకి స్విగ్గీ పాలిటిక్స్

(మొదటిపేజీ తరువాయి)



మోహన్ గురు స్వామికి అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డి విద్యార్థి నాయకుడిగా, శాసనసభ్యుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా వివిధ హోదాల్లో ప్రాతినిధ్యం వహించి సుదీర్ఘంగా సిద్ధాంతపరమైన రాజకీయాలు చేశారని గుర్తు చేశారు. 1984లో పార్లమెంట్‌లో అడుగుపెట్టినప్పటి నుంచి 35 ఏళ్లు వెనుదిరిగి చూడకుండా దేశ రాజకీయాల్లో రాణించారని తెలిపారు. 1969లో రాజకీయాల్లో అడుగుపెట్టి 50 సంవత్సరాలు 2019 చివరి శ్వాస వరకు ప్రజల పక్షాన, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. పెట్రోలియం శాఖ మంత్రిగా ఉన్నప్పుడు తీసుకున్న కీలక నిర్ణయాలతో పాటు సమాచార శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్రసార భారత చట్టాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ప్రతిపక్ష గళాన్ని వినిపించే విధంగా ఒక బలమైన చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు, పత్రికలకు కీలకమైన పాత్ర పోషించే అవకాశం కల్పించారని పేర్కొన్నారు.

**జైపాల్ రెడ్డి పాత్ర విస్మరించలేనిది..**

'తెలంగాణ నుంచి దేశ రాజకీయాల్లో జైపాల్ రెడ్డి బలమైన ముద్ర వేశారు. జైపాల్ రెడ్డికి రాజకీయ ప్రత్యర్థులే గానీ శత్రువులు ఎవరూ లేరు. సిద్ధాంతపరమైన రాజకీయాలే తప్ప వారు ఏనాడూ పదవులను ఆశించలేదు. ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డును అందుకుని ఈ ప్రాంతానికే గౌరవం తీసుకొచ్చారు. తెలంగాణ నుంచి గొప్పగా రాణించిన స్వర్గీయ పీవీ నరసింహారావు తర్వాత జైపాల్ రెడ్డి చట్ట సభల్లో ఈ ప్రాంతానికి గుర్తింపు తెచ్చారు. ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జైపాల్ రెడ్డి పాత్ర విస్మరించలేనిది. వారు లేకపోతే తెలంగాణ వచ్చి ఉండేది కాదు. వారి సమయస్ఫూర్తి, అనుభవం, ఉభయ సభల్లో బిల్లును ఆమోదింప జేయడంలో అత్యంత కీలక పాత్ర పోషించారు. రాజ్యసభలో సవరణలు ప్రతిపాదించినప్పుడు గాని, కేంద్ర కేబినేట్‌లోగాని జైపాల్ రెడ్డి చూపించిన చొరవ మరువలేనిది. సిద్ధాంతపరమైన రాజకీయాలను నమ్మేవారు, పాటించేవారు, సిద్ధాంతాల కోసమే పనిచేసే వాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారు. ఇది దేశానికి, ప్రజాస్వామిక స్ఫూర్తికి ప్రమాదకరం. దేశం వేగంగా ప్రమాదం వైపు పయనిస్తుంది. ప్రజాస్వామిక విలువలు తగ్గి పొలిటికల్ మేనేజ్‌మెంట్లు, పొలిటికల్ మేనేజర్స్ ఎక్కువయ్యారు.

**కార్యకర్తలు లేని రాజకీయాలు..**

కార్యకర్తలు పోయి వాలంటీర్స్ వచ్చారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్తుకు ప్రమాదకరం. యూనివర్సిటీల్లో సిద్ధాంతపరమైన విద్యార్థి రాజకీయాలు రావలసిన అవసరం ఉంది. దేశ రాజకీయాల్లో ధన ప్రభావం తగ్గాలి. వ్యక్తిగత రాజకీయాలకంటే సిద్ధాంతపరమైన భిన్నాభిప్రాయాలు ఉండే రాజకీయాలు ప్రజాస్వామిక విలువలను కాపాడుతాయి. రాజనీతిజ్ఞుడు, మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు గారి, జైపాల్ రెడ్డి స్ఫూర్తి తెలంగాణ రాజకీయాల్లో ఉండాలి. వారి స్ఫూర్తితో అభివృద్ధి, సంక్షేమాన్ని సమతూకం చేసుకుంటూ ప్రభుత్వాన్ని నడిపిస్తాం' అని అన్నారు. జైపాల్ రెడ్డి పేరిట క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ నెలకొల్పిన అవార్డు గ్రహీతలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. అంతకు ముందు సదస్సులో 'భారత్ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ముందున్న సవాళ్లు' అన్న అంశంపై రాజ్యసభ సభ్యుడు డాక్టర్ సస్మిత్ పాత్ర ప్రసంగించారు. కార్యక్రమంలో క్యాపిటల్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ ప్రొ. పురుశోత్తం రెడ్డి, కార్యదర్శి డా. వినోద్ సేథీతో తదితరులు పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డి.. ముందు నీ పదవికి రాజీనామా చెయ్!

- ఆ పదవి అరవింద్, ఈటల, ఆర్ కృష్ణయ్యలకు ఇవ్వు
- అప్పుడు మా పార్టీ గురించి మాట్లాడు: మంత్రి పొన్నం ప్రభాకర్
- రామచందర్‌రావు కరుడుగట్టిన బలహీనవర్గాల వ్యతిరేకి అంటూ ఫైర్
- సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ ఛాంపియన్ అని వ్యాఖ్య



**కరీంనగర్, మహా:** మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ ఛాంపియన్ అని అన్నారు. కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీలకు, మైనార్టీలకు అవకాశాలను ఇచ్చింది. బలహీన వర్గాల ముఖ్యమంత్రి ప్రకటించిన బీజేపీ.. కనీసం శాసనసభ పక్ష నాయకుని కూడా బీసీలకు ఇవ్వలేకపోయింది. ఉన్న బలహీన వర్గాల అధ్యక్షుడు బండి సంజయ్‌ని అకారణంగా తొలగించి.. వేరే వాళ్ళని నియమించారు. ఇటీవల ఐదు శాసనమండలి ఖాళీలకు అన్ని రాజకీయ పార్టీలు సామాజిక న్యాయం జరిగేలా బడుగు బలహీన వర్గాలకు కేటాయించారు. మా ప్రభుత్వం ఇటీవల ముగ్గురు మంత్రులను సామాజిక న్యాయం ద్వారా కేటాయించారు...అని పొన్నం పేర్కొన్నారు. కరుడుగట్టిన బడుగు బలహీనవర్గాల వ్యతిరేకి రామచంద్రరావును బీజేపీ అధ్యక్షుడుని చేశారు.

**శాసనసభలో మద్దతు తెలిపితే..**

ముందు మీరు మీ ఆలోచన విధానాన్ని మార్చుకోండి. కిషన్‌రెడ్డి ముందు మీ మంత్రి పదవికి రాజీనామా చేసి అరవింద్‌కి, ఈటల రాజేందర్, ఆర్ కృష్ణయ్యలకు ఇవ్వండి. వాళ్ళకి ఈ మంత్రి పదవి ఇచ్చి తర్వాత మమ్మల్ని ప్రశ్నించండి. ఆనాడు మండల్ కమిషన్ వస్తే కమండల్ తీసుకొచ్చారు. మళ్ళీ కాంగ్రెస్ పార్టీ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తే పాయల్ శంకర్ లాంటి వాళ్లు శాసనసభలో మద్దతు తెలిపితే వాళ్ల ఆటలు నడవకుండా అడ్డం పడే ప్రయత్నం చేస్తున్నారు. బీజేపీ చేస్తున్న కుట్రలను బలహీన వర్గాలు చూస్తూ ఊరుకోవు. మేము అడుగుతున్న దానికి బీజేపీ జవాబు చెప్పాలి. మా పార్టీలో బలహీన వర్గాలకు అన్యాయం జరిగితే అంతర్గతంగా మేము అడుగుతాం. బలహీన వర్గాల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు హిందువులు, ముస్లింల పేరు మీద డైవర్షన్ లేకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు బిల్లు రాష్ట్రపతి దగ్గర ఉన్న దానిని ఆమోదింపజేయాలి. మీరు బిల్లు ఆమోదింపజేయగానే కోర్టు చెప్పిన విధంగా సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు నిర్వహించడానికి బీజేపీ సహకరించాలి' అని మంత్రి పొన్నం వ్యాఖ్యానించారు.

# దమ్ముంటే చర్చకు రా..

(మొదటిపేజీ తరువాయి)

గత పదేళ్ల అధికారం చేపట్టిన కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణలో రిత్వి ప్రాజెక్ట్ రూ.2000 కోట్లతో పనులు చేపట్టారని... వాటిని నామినేషన్ కింద ఇచ్చారా అని ఎంపీ సీఎం రమేష్ ప్రశ్నించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బురద జల్లాలని తనపై కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ మోహన్ రెడ్డికి ఇంట్లో కుంపటి ఉన్నట్లుగానే.. తెలంగాణలో కేటీఆర్‌కి ఉందని ఆరోపించారు. దీని నుంచి ప్రజలను మభ్యపెట్టడానికి కేటీఆర్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ కవిత జైల్లో ఉన్నప్పుడు ఢిల్లీలో తన ఇంటికి వచ్చి కేటీఆర్ కలిసిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. తమపై వచ్చిన కేసులను తొలగిస్తే బీజేపీతో బీఆర్ఎస్‌ను విలీనం చేయడానికి సిద్ధమేనని చెప్పిన మాటలపై కేటీఆర్ సమాధానం చెప్పాలని ఎంపీ సీఎం రమేష్ సవాల్ విసిరారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ కలసి పోటీ చేస్తాయనే భయాందోళనలతో మాజీ మంత్రి కేటీఆర్ ఉన్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణలో బీజేపీ, టీడీపీ కలిసి పోటీ చేస్తే కేటీఆర్‌కి ఏంటి బాధ అని ప్రశ్నించారు. తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డికి మద్దతుగా ఉన్నారని రెడ్లను, ఏపీలో చంద్రబాబుకు మద్దతుగా ఉన్నారని కమ్మ కులస్తులను కేటీఆర్ విమర్శించిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు. కేటీఆర్ చేసిన ఆరోపణలపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని ఛాలెంజ్ చేశారు. కేటీఆర్ తెలంగాణ, ఏపీతోపాటు, దేశ ప్రజలందరికీ జవాబు చెప్పాలని ఎంపీ సీఎం రమేష్ డిమాండ్ చేశారు. తొలి ఎన్నికల్లో 300 ఓట్లతో ఎలా గెలిచావో చెప్పమంటావా అంటూ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు

# నీ సవాల్ స్వీకరిస్తున్నా..

**సీఎం రమేష్‌కు కేటీఆర్ కౌంటర్**



(మొదటిపేజీ తరువాయి)

స్కాంపై.. రెండిటిపైనా కలిసి చర్చకు తాను సిద్ధమని కేటీఆర్ ట్వీట్ లో తెలిపారు. హెచ్ సీయూ భూములు తాకట్టు పెట్టి 10 వేల కోట్లు దోచుకున్న.. పనికి సహకరించినందుకు ఒక రోడ్డును క్రియేట్ చేశారని అన్నారు. నేను ఆనాడు చెప్పింది ఈనాడు రుజువైంది. దొంగతనం బయటపడటంతో.. అటెన్షన్ డైవర్షన్ కోసం పనికి రాని కథలు చెబుతున్నారని అన్నారు. రూల్స్ ను బ్రేక్ చేయడం.. కాంట్రాక్టును అడ్డంగా అనుకున్న వాళ్లకు కట్టబెట్టడం నీ దోస్తు రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు.

# అన్నా.. కాపాడండి అన్నా

ప్రాణాలు పోయే ముందు బీటెక్ విద్యార్థిని నరకయాతన

కంటతడి పెట్టించిన ఘటన



**షాద్ నగర్, మహా:** " అన్నా మా ఇంటికి ఫోన్ చేయండన్నా.. నన్ను నాన్నను కాపాడండి అన్నా.. " ఇవి ప్రాణాలు పోయే ముందు బీటెక్ విద్యార్థిని ఆర్తనాదాలు. రోడ్డు ప్రమాదంలో లారీ టైర్ల మధ్యలో ఇరుక్కున్న ఆ యువతి..బాధ వర్ణనాతీతం. నొప్పి భరించలేక విలవిల్లాడిపోయింది. తన కళ్ల ముందే తండ్రి మరణాన్ని చూసిన ఆమె.. కాసేపటికి తానూ తనువు చాలించింది. ఈ ఘటన అక్కడున్న వారందరినీ కంటతడి పెట్టించింది. రంగారెడ్డి జిల్లా షాద్నగర్ చౌరస్తాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రీకూతుళ్లు ప్రాణాలు కోల్పోయారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ చౌరస్తాలో శనివారం ఉదయం ఘోర ప్రమాదం చోట చేసుకుంది. కూతురికి కాలేజీకి టైం అవుతోంది. సమయానికి అందుబాటులో ఉన్న తండ్రి.. కూతురిని బైకుపై ఎక్కించుకుని బయలుదేరాడు. గమ్యస్థానికి చేరుకునేలోపే వారిపై విధి కన్నెర్ర చేసింది. దీంతో కాసేపట్లో కాలేజీ క్లాస్ రూంలో అడుగుపెట్టాల్సిన యువతి.. తిరిగిరానిలోకాలకు చేరుకుంది. షాద్ నగర్ కు చెందిన మచ్చేందర్ అనే వ్యక్తి.. బీటెక్ చదువుతున్న తన కూతురు మైత్రిని బైకుపై ఎక్కించుకుని కాలేజీకి బయలుదేరాడు. షాద్ నగర్ చౌరస్తా వద్దకు రాగానే వీరి బైకును ట్యాంకర్ డీకొట్టింది. దీంతో తీవ్రగాయాలపాలైన మచ్చేందర్.. అక్కడికక్కడే మృతి చెందాడు. అతడి కూతురు మైత్రి లారీ టైర్ల మధ్యలో ఇరుక్కుపోయింది. తీవ్రగాయాలపాలైన ఆమె.. బయటికి రాలేక విలవిల్లాడిపోయింది. చుట్టూ గుమికూడిన వారిని చూసి.. కాపాడండి.. అన్నా.. అంటూ కేకలు పెట్టింది. ప్రాణాలు పోయే స్థితిలో ఉన్న ఆమె.. ఎలాగోలా తన ఫోన్ బయటికి తీసి అక్కడున్న వారికి ఇచ్చింది. మా ఇంటికి ఫోన్ చేయండి అన్నా.. అని కోరింది. ఇంతలో ఆమె ఫోన్ కు ఫోన్లు రావడంతో స్థానికులు విషయం తెలియజేశారు. అయితే ఇంతలోనే మైత్రి కూడా తనువు చాలించింది. ప్రాణాలు పోయే ముందు ఆమె ఆర్తనాదాలు విని అంతా కంటతడి పెట్టారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాలను స్వాధీనం చేసుకుని షాద్ నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో మృతుల స్వగ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.





# సర్కార్ బడుల్లో చదివితే సైకిల్

## ఈ సైకిల్ నరేంద్ర మోదీ గిఫ్ట్

త్వరలోనే 'మోదీ కిట్స్' అందిస్తా.. పొన్నం స్టీల్ బ్యాంక్ అభినందనీయం

ఈ పార్లమెంట్ పరిధిలో రాజకీయాలు చేయ.. అభివృద్ధే ముఖ్యం

హుస్నాబాద్ లో సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్

**హుస్నాబాద్, మహా:** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తాను రాజకీయాలు చేయబోనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పనిచేస్తామని, ఇద్దరం కలిసి హుస్నాబాద్ నియోజకవర్గంలో త్వరలోనే నవోదయ సైనిక్ స్కూల్ ను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంత్రి పొన్నం ప్లాస్టిక్ ను నిర్మూలించడంలో భాగంగా హుస్నాబాద్ లో 'స్టీల్ బ్యాంక్' ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మోదీ స్ఫూర్తితో తాను 'మోదీ గిఫ్ట్' పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను అందిస్తుండటం సంతోషంగా ఉందన్నరు. అతి త్వరలోనే నర్సరీ నుండి 6వ తరగతి చదివే విద్యార్థులందరికీ బ్యాగు, స్టీల్ వాటర్ బాటిల్, నోట్ బుక్స్, పెన్ను, పెన్సిల్ తో కలిపి 'మోదీ కిట్స్' ఇవ్వబోతున్నామన్నారు. ఈ సందర్భంగా ''ప్రభుత్వ పాఠశాలల్లో చదవండి. సైకిల్ ను బహుమతిగా పొందండి''అని ఆఫర్ ఇచ్చారు. ఇకపై తాను ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను అందజేస్తానని ప్రకటించారు. కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి ఎదుగుతారనే దానికి సిద్దిపేట జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, పోలీస్ కమిషనర్ లే నిదర్శనమన్నారు.

**అట్టహాసంగా కార్యక్రమం...**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ''మోదీ గిఫ్ట్'' పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివే వందలాది మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు జిల్లా కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, స్థానిక ఆర్డీవో, డీఈవో తదితరులు పాల్గొన్నారు. ఈ సదర్భంగా బండి సంజయ్ కుమార్ కు విద్యార్థులు, స్థానిక నాయకులు వినూత్న రీతిలో ఘన స్వాగతం పలికారు. పలువురు విద్యార్థులు బండి సంజయ్ కు ముందస్తుగా రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలపడంతోపాటు రాఖీ కట్టారు. ఈరోజు కార్గిల్ దివస్. కార్గిల్ అమరవీరుల త్యాగాలను కేంద్రం వృథా చేయదన్నారు.



# పదోన్నతులకు పచ్చజెండా

- టీచర్లకు రాష్ట్ర సర్కార్ తీపి కబురు
- సంబంధిత ఫైల్స్‌పై సీఎం రేవంత్ సంతకాలు
- రెండు రోజుల్లో ప్రకటన విడుదలయ్యే అవకాశం

**మహా:** ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. టీచర్ల పదోన్నతులకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. దీనికి సంబంధించిన దస్త్రంపై సీఎం రేవంత్‌రెడ్డి సంతకాలు చేశారు. ఈ నేపథ్యంలో త్వరలో ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు రానున్నాయి. దీనికి సంబంధించి రెండు రోజుల్లో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2000 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించే అవకాశం ఉంది. స్కూల్ అసిస్టెంట్లకు గెజిటెడ్ హెడ్‌మాస్టర్‌లుగా పదోన్నతి రావాల్సి ఉంది.

**2 వేల మందికి మేలు..**

గతేడాది సుమారు 1500 మంది స్కూల్ అసిస్టెంట్లకు ఈమేరకు పదోన్నతి ఇచ్చారు. కొన్ని కారణాల వల్ల మల్టీజోన్2లో మిగిలిపోయినవి, పదవీ విరమణ వల్ల సుమారు 750 గెజిటెడ్ హెచ్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతి ఇచ్చి వీటిని భర్తీ చేయాల్సి ఉంటుంది. కొంతకాలంగా ఉపాధ్యాయులు దీనికోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన ఫైల్ క్లియర్ అయ్యింది. పదోన్నతులతో ఖాళీ అయ్యే స్కూల్ అసిస్టెంట్ పోస్టులను ఎస్జీటీలతో భర్తీ చేయనున్నారు. అదేవిధంగా డీఎస్సీ 2012 తర్వాత పీఈటీ, భాషపండితులకు కూడా అప్‌గ్రేడ్ చేయాల్సి ఉంది. వీరు దాదాపు 800 మంది ఉన్నారు. వారి పదోన్నతికి కూడా ప్రభుత్వం అనుమతించినట్లు సమాచారం.

# నా ఓటమి కోసం పనిచేసినోళ్ల తోకలు కత్తిరించాలి

**నన్ను ఓడించాలని మా పార్టీ నాయకులే ప్రయత్నించారు**

**నా దగ్గర ఆధారాలున్నాయి.. కాదని రాముడి మీద ఒట్టేస్తారా?**

**బీజేపీ ఎంపీ డీకే అరుణ సంచలన వ్యాఖ్యలు**



**మహబూబ్‌నగర్, మహా:** బీజేపీ ఎంపీ డీకే అరుణ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఓడించాలని తమ పార్టీ నాయకులే కొందరు ప్రయత్నించారని, తన దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని కామెంట్స్ చేశారు. వారిపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. శనివారం జరిగిన జిల్లా కార్యకర్తల సమ్మేళనంలో ఆమె మాట్లాడుతూ.. 'జై శ్రీరాం అంటాం కదా.. ఆ శ్రీరాముడి మీద ఒట్టేసి చెప్పండి.. మీరంగా బీజేపీకి అనుకూలంగా పనిచేశారా..?' అంటూ వేదికపై నుంచి ప్రశ్నించారు. ఎవరెవరు తన ఓటమి కోసం పనిచేశారో వాళ్ల తోకలు కత్తిరించాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని కోరారు. ఆ నివేదికను పున: పరిశీలించాలని అన్నారు. ఎంపీ ఎన్నికల వేళ పార్టీ లైన్‌కు వ్యతిరేకంగా రాజీనామాలు చేసిన వారిని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ఆనాడు రాజీనామా చేయించినోళ్లు ఇవాళ మీటింగ్‌కు రావడం ఏంటని ప్రశ్నించారు. బీజేపీ అంటే క్రమశిక్షణకు మారుపేరని, క్రమశిక్షణా రాహిత్యంగా వ్యవహరించిన వారిని తొలగించాలని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు న్యూట్రల్‌గా ఉంటారని తామంతా నమ్ముతున్నట్టు చెప్పారు. కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరికి టికెట్లు ఇచ్చినా అందరం కలిసే పనిచేస్తామని ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు.

# విశ్వవిద్యాలయాలు అద్భుత వైజ్ఞానిక కేంద్రాలు

## దశాబ్ద కాలంగా ఓయూలో భావ స్వేచ్ఛ లేకుండా పోయింది

నైపుణ్యం కలిగిన విద్యార్థులను అందించి, ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

ఆర్ట్స్ కళాశాల వార్షికోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి




**హైదరాబాద్, మహా :** విద్యారంగం సమూల మార్పు కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గత 10 సంవత్సరాలు యూనివర్సిటీలకు వైస్ చాన్స్ లర్ల నియామకం లేదు, ప్రొఫెసర్ల రిక్రూట్మెంట్లు లేవు యూనివర్సిటీలు నిర్వీర్యం కాకూడదనే మా ప్రభుత్వం రాగానే సామాజిక స్పృహ కలిగిన వ్యక్తులను వైస్ ఛాన్స్లర్లుగా నియమించాం, ప్రొఫెసర్ల నియామకం ప్రారంభించామని తెలిపారు. నైపుణ్యం లేని విద్య మూలంగా భవిష్యత్తు అంధకారంగా మారుతుందని భావించిన మా ప్రభుత్వం మొట్టమొదటి స్కిల్ యూనివర్సిటీని ఫ్యూచర్ సిటీలో చకచకా నిర్మిస్తున్నాం అని తెలిపారు. రాష్ట్రంలోని 100 ఐటిఐ లను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని తెలిపారు. కోటి ఉమెన్స్ కళాశాలకు వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టి భవన నిర్మాణానికి 500 కోట్లు కేటాయించామని తెలిపారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల డైట్ చార్జీలు 40 శాతం కాస్మోటిక్ చార్జీలు రెండు వందల శాతం పెంచి బెస్ట్ డాక్టర్లతో మెనూ రూపొందించి అమలు చేస్తున్నామని తెలిపారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని భావించి ప్రతి నియోజకవర్గంలో 200 కోట్లతో 25 ఎకరాల్లో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం ఇవి ఈ రాష్ట్ర గతినే మార్చి దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఈ దేశానికి ప్రధాని పీవీని అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీకే దక్కిందన్నారు. ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ఈ దేశాన్ని గ్లోబలైజేషన్, మోడ్రనైజేషన్ పేరుతో గట్టెక్కించారని తెలిపారు. అనేకమంది బ్యూరోక్రాట్లు, సైంటిస్టులు, రాజకీయ నాయకులను, మేధావులను ఉస్మానియా యూనివర్సిటీ అందించింది అన్నారు. ఇక్కడ చదువు పూర్తి చేసుకుని బయటికి వెళ్తున్న విద్యార్థులు ఉద్యోగాలు పొంది కుటుంబాలకు అండగా ఉండటమే కాదు... విధాన నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదిగి సమాజాభివృద్ధికి తోడ్పడాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. మార్క్సిజం, మావోయిజం, గాంధీ ఇజం అన్ని భావాలు మదనం జరిగితేనే నిజమైన యూనివర్సిటీ అన్నారు. మా ప్రభుత్వం నియంత్రణ, ఒత్తిడి, అనగదొక్కడం వంటి వాటికి వ్యతిరేకం అది మా విధానం కాదు అన్నారు. ఒక ఫిలాసఫర్ చెప్పినట్టు మీ వాదనతో నేను ఏకీభవించకపోవచ్చు కానీ మీ చెప్పే హక్కును నా ప్రాణం ఉన్నంత వరకు రక్షిస్తా అన్నారు. ఆ విధంగానే రాష్ట్ర ప్రభుత్వం అందరికీ స్వేచ్ఛనిచ్చిందని తెలిపారు. యూనివర్సిటీలో జరగాల్సిన చర్చ, భావ స్వేచ్ఛ దశాబ్ద కాలంగా లేకుండా పోవడంతో ఈ రాష్ట్రానికి నష్టం జరిగిందని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. గత పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా ప్రత్యక్షంగా చూశాను ఏ భావం వ్యక్తం చేసిన ఎవరు ఏం చేస్తారో అన్న ఆందోళన అందరి ముఖాల్లో కనిపించేది అన్నారు. గత ఎన్నికలకు ముందు నాలుగు మాసాల పాటు ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పీపుల్స్ మార్చ్ పేరిట తాను చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి అనేక అంశాలు తనకు వివరించారని తెలిపారు. ఈ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం తీసుకురావాలి, సంపద అంతా ప్రజలకు పంచాలి అంటూ పాదయాత్ర ద్వారా మాలో నమ్మకం పెరిగిందని తనతో కలిసి నడిచిన అనేకమంది మహిళలు చెప్పిన విషయాన్ని డిప్యూటీ సీఎం వివరించారు. అందుకే మేము అధికారంలోకి రాగానే మొదట అందరికీ స్వేచ్ఛ ఇచ్చామని, అన్నివాదాలు వినేందుకు ప్రభుత్వ తలుపులు బార్లా తెరిచామని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ఎనర్జీ, ఎడ్యుకేషన్ ప్రపంచానికి దిక్సూచిగా మారాలి అని అభిప్రాయపడ్డారు.



# సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్

## కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో సందడి

### హాజరైన నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, తరలివచ్చిన జనం

**ఆదిలాబాద్, మహా :** ఆదిలాబాద్ పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజా సేవ భవన్లో శనివారం ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రజలు, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రజలు తమ సమస్యలను ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి కి వివరించి వినతి పత్రాలు అందించారు. సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను ప్రభుత్వ పెద్దల వద్దకు చేర్చి పరిష్కారం కోసం కృషి చేస్తానని కంది శ్రీనివాస రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్, సెడ్మకే ఆనంద్ రావు, భూపెల్లి శ్రీధర్,,మునిగెల విట్టల్, లోక ప్రవీణ్ రెడ్డి, జహీర్ రంజానీ ,బండారి సతీష్, మజాహిదీన్ ,శాంతన్ రావు, అల్చెట్టి నాగన్న, సుధాకర్ గౌడ్, రాందాస్ నాక్లే,M A షకీల్,కాప్రి వెంకట్ రెడ్డి, భోజ రెడ్డి, అఫ్రోజ్, సంజీవ్ రెడ్డి, శ్రవణ్ నాయక్,భావన సింగ్, లత ,సోనియా మంథని,గంటూ బాయి, కుమ్ర చంద్ర షావు తదితరులు హాజరయ్యారు.

# ఎల్బీనగర్‌లో ఘనంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బర్త్ డే సెలబ్రేషన్స్..

**ఎల్బీనగర్,మహా:** ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మన్సురాబాద్ లోని ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జక్కిడి రఘువీర్ రెడ్డి ఎమ్మెల్యే బర్త్ డే వేడుకలు నిర్వహించి మన్సురాబాద్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా షూస్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సతీమణి దేవిరెడ్డి కమల సుధీర్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు షూస్,వాటర్ బాటిల్స్ అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు వాటిని త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఇక్కడ కావాల్సిన సదుపాయాలకు తాను కృషి చేస్తానని చారిటబుల్ ట్రస్టు నిర్వాహకుడు రఘువీర్ రెడ్డి హామీ ఇచ్చారు ఇక్కడ కావాల్సిన భోజనాల షెడ్డు నిర్మాణానికి తాను కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ జిట్ట రాజశేఖర్ రెడ్డి, పోచబోయిన జగదీష్ యాదవ్, శ్రీధర్ ,స్కూల్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.



# కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

**ఆదిలాబాద్, మహా :** నూతనంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన మల్లెపూల నర్సయ్య శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజా సేవాభవన్ ను సందర్శించారు. అసెంబ్లీ ఇచార్జి కంది శ్రీనివాస రెడ్డి తో పాటు కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు పూల బొకేలతో ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, గిమ్మ సంతోష్, సెడ్మకే ఆనంద్ రావు, భూపెల్లి శ్రీధర్,లోక ప్రవీణ్ రెడ్డి, అల్చెట్టి నాగన్న, సుధాకర్ గౌడ్, కొండూరి రవి, ఎం ఏ షకీల్ ,రఫీక్ ,శ్రీలేఖ ,దాసరి ఆశన్న తదితరులు హాజరయ్యారు.



# నిత్యాన్నదానం సందర్శించి స్వయంగా వడ్డన చేసిన కంది శ్రీనివాస రెడ్డి

**ఆదిలాబాద్, మహా :** ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజా సేవాభవన్ లో గత మూడున్నరేళ్ళుగా నిరంతరాయంగా కొనసాగుతున్న నిత్యాన్న దాన కేంద్రాన్ని కంది శ్రీనివాస రెడ్డి శనివారం సందర్శించారు. కేంద్రానికి ఆకలి తీర్చుకోవడానికి వచ్చిన అందరికి నమస్కరిస్తూ ఆప్యాయంగా పలకరించారు. ఎలా ఉన్నారంటూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భోజనం, తాగునీటి సౌకర్యాలను పరిశీలించారు. వచ్చిన వారికి ఆయన స్వయంగా వడ్డన చేస్తూ కడుపు నిండా భోజనం చేయాలని కోరారు. కంది శ్రీనివాస రెడ్డి చేస్తున్న నిత్యాన్న దానంతో పాటు సామాజిక సేవలను అందరు ప్రశంసించారు.పేదల ఆకలి తీర్చడం భగవంతుడు తనకు కల్పించిన అదృష్టమని కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.తరుచుగా వచ్చేవారితో పాటు ఆదిలాబాద్ కు చుట్టుపక్కల గ్రామాల వారు ఏ పని మీద వచ్చినా మధ్యాహ్నం వేళ అన్నదాన కేంద్రంలో భోజనం చేయవచ్చని తెలిపారు. తాను గెలిచినా ఓడినా నిత్యాన్నదానం మాత్రం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, గిమ్మ సంతోష్, శాంతన్ రావు, భూపెల్లి శ్రీధర్,లోక ప్రవీణ్ రెడ్డి, సుధాకర్ గౌడ్, ఎంఏ షకీల్ , రాంరెడ్డి,అశోక్ తదితరులు హాజరయ్యారు.



# వీర జవాన్‌ల త్యాగాలు మరువలేనివి

## జిల్లా కలెక్టర్ రాజర్శి షా

**ఆదిలాబాద్, మహా:** మాతృ భూమి రక్షణ కోసం శత్రు దేశాలతో వీరోచితంగా పోరాడి అసువులు బాసిన వీర జవాన్ల త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. కార్గిల్ దివస్ ను పురస్కరించుకొని శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గల కార్గిల్ పార్క్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమర వీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి.. ఘనంగా నివాళులర్పించారు. దేశ రక్షణలో సైనికుల త్యాగనిరతిని గుర్తు చేసుకుంటూ వారి సేవలను కొనియాడారు. ఎన్ సిసి కేడెట్ లు సైతం అమరవీరుల స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. మాజీ సైనికుల సంఘం ప్రతినిధులు అమరవీరుల స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించారు. అమర సైనికుల ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో అసువులు బాసిన అమర జవాన్ల త్యాగాలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు. జవాన్ల స్ఫూర్తి నేటి యువతరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. దేశ రక్షణలో భాగంగా ప్రాణ త్యాగాలు చేసిన జవాన్ల సేవలు మరవలేనివని అన్నారు. దేశ స్వాతంత్ర సమయంలోనూ అనేక మంది వీరులు అసువులు బాసారని, వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్ కమిషనర్ రాజు తదితరులు పాల్గొన్నారు.





### సైనికుల త్యాగాలకు ప్రతిబింబం

# కార్గిల్ దివస్

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మహా :** సైనికుల త్యాగాలకు ప్రతిబింబం "కార్గిల్ దివస్" అని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సైనికులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్గిల్ దివస్ కార్యక్రమాన్ని కార్మికుల త్యాగాలకు ప్రతిబింబమని, భావితరాలకు తెలిసే విధంగా జరుపుకుంటున్నామని తెలిపారు. 1999 లో నావీ, ఎయిర్ ఫోర్స్, ఆర్మీ సమిష్టిగా పోరాడి మన దేశ సరిహద్దులను కాపాడారని, ఆ సమయంలో పోరాడి అమరులైన సైనికుల త్యాగాలను స్మరించుకోవాలని తెలిపారు. భారత దేశాన్ని సరిహద్దులలో సైనికులు 365 రోజులు 24 గంటలు ప్రతి క్షణం కంటికి రెప్పలా కాపాడుతున్నారని, దేశ ప్రజల రక్షణ కోసం అందరినీ వదిలి దేశ సేవలో ఉన్నారని తెలిపారు. నిరంతరం విధులు నిర్వహిస్తున్న సైనికులకు గౌరవంగా కార్గిల్ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని తెలిపారు. మాజీ సైనికులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు.



# ఏటీఎంలో చోరీ.. నగదు ఎత్తుకెళ్లిన దొంగలు

**ఆదిలాబాద్, మహా:** పట్టణంలోని రామ్ నగర్ లో గల ఏటీఎం లో శనివారం తెల్లవారుజామున దొంగతనం జరిగింది. రాంనగర్ కాలనీలో గల ఎస్బీఐ బ్రాంచ్ఏ టీఎంలో దొంగలు పడి నగదును ఎత్తుకెల్లారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ జీవన్ రెడ్డి, మావల, ఆదిలాబాద్ వన్ టౌన్సీ ఐలు స్వామి, సునీల్ కుమార్ లు ఘటన స్థలానికి చేరుకున్నారు. గుర్తులు తెలియకుండా కెమెరాపై బ్లాక్ స్ప్రే చేసి దొంగలు నగదుతో ఉడాయించినట్లు గుర్తించారు. ఏటీఎం మిషన్ ను గ్యాస్ కట్టర్ తో కట్ చేసినట్టు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. అయితే అందులో ఎంత డబ్బు ఉందన్నా విషయమై స్పష్టత రావాల్సి ఉంది. సీసీ టీవీ ఫుటేజ్ లను బ్యాంక్ వారు పోలీసులకు అందించలేదని, ఫిర్యాదు కూడా అందలేదని మావల సీఐ స్వామి తెలిపారు. ఘటన స్థలంలో వేలిముద్రల సేకరణ, దొంగతనం జరిగిన తీరును పరిశీలించి విచారణ ప్రారంభించినట్లు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు అందజేస్తాం

- ఐటీశాఖ, రంగారెడ్డి ఇన్చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు
- గత ప్రభుత్వ పదేండ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలే
- ప్రభుత్వం ప్రకటించిన ప్రతి సంక్షేమ పథకం ప్రతి ఇంటికి అందజేస్తాం
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి



**అబ్దుల్లాపూర్మెట్,మహా:** అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు ఇస్తామని ఐటీశాఖ, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు అన్నారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రంగారెడ్డి జిల్లా, పెద్ద అంబర్పేట్ తారా కన్వెన్షన్ హాల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటీశాఖ, అసెంబ్లీ వ్యవహారాల, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి, రోడ్డు డవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డిలు హాజరయ్యారు ఈ సందర్భంగా ఐటీశాఖ, ఇన్చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు మాట్లాడుతూ..గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. కేవలం అబ్దుల్లాపూర్మెట్ మండలం, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలకు 10,050 రేషన్ కార్డులు కొత్తగా మంజూరు చేశామని తెలిపారు. గతంలోసిండికెట్ రాకెట్లు గా ఏర్పడి రేషన్ అమ్ముకుని రీసైక్లింగ్ చేసేవారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రజాపానలో ప్రతి ఒక్కరికీ 6 కిలోల సన్నబియ్యం అందజేస్తున్నామని తెలిపారు. అదే విధంగా గత పాలకులు ఒక్కరికీ ఇళ్లు ఇచ్చిన దఖాలాలు లేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి ప్రత్యేకమైన నిధులు హెచ్ఎండీఏ కావాలని మల్రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయించుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి సీఎం రేవంత్రెడ్డి చొరవతో, ఆర్అండ్బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డిలతో మాట్లాడి తుర్కయంజాల్ మున్సిపాలిటీకి రూ.100 కోట్లు, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీకి రూ.50 కోట్లు, అదే విధంగా నియోజకవర్గానికి సంబంధించి ఆర్అండ్ బీ రోడ్లకు సంబంధించి రూ.25 కోట్లలను మంజూరు చేయించుకుని ఈ ప్రాంత అభివృద్ధి జరగాలని..... మెరుగైన రోడ్లు, మౌలిక సదుపాయాలు ఉండాలని మంత్రులతో, అధికారులతో మాట్లాడి నిధులను తెచ్చుకొని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నాడని ఎమ్మెల్యే పై ప్రశంసలు జల్లు కురిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని చెప్పారు. గడిచిన ఒక్కటిన్నర సంవత్సర కాలంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుగా లేకున్నా కానీ గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతినెల రూ.7వేల కోట్ల మిత్తిలు కట్టుకుంటూనే..సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను చూసి ఒర్వలేక.. ఈర్ష్య, అసూయతో సోషల్ మీడియా ద్వారా మరియు ఇతర మీడియాల ద్వారా మా ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పాలకులు ధరణి ని తీసుకొచ్చి ప్రభుత్వ భూములను కొల్లగొట్టారని.. మా ప్రభుత్వ హయాంలో ఎప్పుడు ఆ భూములను ఇంచు కూడా వదలనకుండా వెనక్కి తీసుకొని.. నిరుపేదలకు పంచుతామని ఆయన హామీనిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి మద్దతు తెలపాలని సంక్షేమాలను చూసి ఆయన వెంటనే ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించానని అర్హులందరికీ పథకాలు అందుతాయన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఉన్న భూములను అన్యాయక్రాంతం చేసి.. ఒక వైపు ఫార్మా సిటీ అని.. మరోవైపు కబ్జాలు చేశారని ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లా చెందిన భూములు చాలా విలువైనవని అన్యాక్రాంతమైన భూములను రక్షించి.. పేదలకు పంచుతామన్నారు. కబ్జాదారుల కబంద హస్తాల నుంచి భూములను కాపాడుతానని అన్నారు. గతంలో మహిళ గ్రూపుల సభ్యులను పట్టించుకోలేదని.. కాంగ్రెస్ ప్రజాపాలనలో సీఎం రేవంత్రెడ్డి ప్రతి మహిళలను కోటీశ్వరులను చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్రెడ్డి, వైస్ చైర్మన్ సీహెచ్ భాస్కరచారి, డీఎస్వో వనజా, డీపీఆర్వో శ్రీకాంత్, కందుకూరు ఆర్డీవో జగదీశ్, అబ్దుల్లాపూర్మెట్ తహసీల్దార్ సుదర్శన్రెడ్డి, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కమీషనర్ ఎస్. రవీందర్రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, ఎంపీవో మధుసూదన చారి సంబంధిత అధికారులు, మాజీ తాజా ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తులు పాల్గొన్నారు.

# ఫరూక్‌నగర్‌లో యూరియా కొరతపై ఆందోళన వద్దు

## ఫరూఖ్ నగర్ మండలం వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్ కుమార్

**షాద్‌నగర్, మహా:** ఫరూక్‌నగర్ మండలంలో యూరియా కొరతపై రైతులు ఆందోళన చెందవద్దని వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్ కుమార్ విజ్ఞప్తి చేశారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలానికి ప్రతిరోజూ 75 మెట్రిక్ టన్నుల (1500 బస్తాలు) యూరియా సరఫరా అవుతోందని మండల వ్యవసాయ అధికారి శనివారం మీడియాకు తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (ప్యాక్స్) మరియు రైతు సేవా కేంద్రాల (ఆగ్రోస్) ద్వారా ఈ యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎలాంటి అపోహలనూ నమ్మవద్దని ఆయన స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో రైతులకు సరిపడా యూరియా పంపిణీ జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఇప్పటివరకు ఫరూక్‌నగర్ మండలానికి 950 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని ఆయన వెల్లడించారు.



**మండలంలో అందుబాటులో ఉన్న యూరియా నిల్వలు**

- ప్రాథమిక వ్యవసాయ కోఆపరేటివ్ సొసైటీ (ప్యాక్స్): 25 మెట్రిక్ టన్నులు (550 బస్తాలు)
- ఆగ్రో రైతు సేవా కేంద్రం (ఆగ్రోస్ 2), కేశంపేట రోడ్, షాద్‌నగర్: 20 మెట్రిక్ టన్నులు (450 బస్తాలు)
- ఆగ్రో రైతు సేవా కేంద్రం, మొగిలిగిద్ద: 25 మెట్రిక్ టన్నులు (500 బస్తాలు)
- మన గ్రోమోర్ సెంటర్, కేశంపేట రోడ్, షాద్‌నగర్: 10 మెట్రిక్ టన్నులు (250 బస్తాలు)
- రాఘవేంద్ర కమర్షియల్ కార్పొరేషన్: 1.2 మెట్రిక్ టన్నులు
- వసుంధరా ఏజెన్సీస్: 1.17 మెట్రిక్ టన్నులు
- శ్రీ సాయి ఫెర్టిలైజర్స్: 1 మెట్రిక్ టన్ను
- శ్రీ కృష్ణ ఫెర్టిలైజర్, పరిగి రోడ్, షాద్‌నగర్: 1.25 మెట్రిక్ టన్నులు.

ప్రస్తుతం ఫరూక్‌నగర్ మండలంలో దాదాపు 100 మెట్రిక్ టన్నుల (2000 బస్తాలు) యూరియా అందుబాటులో ఉందని ఆయన తెలిపారు.



# బీసీల రిజర్వేషన్లపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదు : ఆచారి

**ఆమనగల్లు, మహా:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంకు లేదని రిజర్వేషన్ల పేరుతో మోసం చేసే పక్రియ అని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి చెప్పారు. శనివారం అమనగల్లు పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే బిల్లుపై సరైన పక్రియ చేపట్టేవారని ఆర్డినెన్స్ తీసుకరారని తెలిపారు. ఎన్నికల ముందు బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామన్నారే తప్ప కేంద్రం ఇస్తేనే అమలు చేస్తామని ఎక్కడ చెప్పలేదన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేస్తాం

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్ మహా ;** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో మహిళా సమాఖ్యలు ఏర్పాటుచేసిన స్వీట్ అండ్ ఫుడ్ ఫెస్టివల్ ని శనివారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. మహిళలు తయారు చేసిన పలు రకాల వంటలను సందర్శించి, మహిళా సమాఖ్యల కృషిని అభినందించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ మహిళా సమాఖ్య సంఘాలకు ఆర్థిక చేయూత నిచ్చే దిశగా రూ. 5 కోట్ల 50 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా సమాఖ్యలు స్వయం సహాయక బృందాలుగా ఏర్పడి,సొంత కాళ్లపై నిలబడటానికి కార్యక్రమాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, వారికి వడ్డీ లేని రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తోంది. ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని, మహిళలు మరింత ఆర్థిక అభివృద్ధిని సాధించాలని కోరారు.

# అనాధ ఆశ్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




**రాజేంద్రనగర్, మహా :** శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామంలో చిల్డ్ హెవేన్ ఇంటర్నేషనల్ ఉమెన్ అండ్ చిల్డ్రన్స్ (ఇండియా) స్వచ్ఛంద సంస్థ తల్లితండ్రులు లేని అనాధ పిల్లల కోసం చిల్డ్రె హెవెన్ ఇంటర్నేషనల్ ఉమెన్ అండ్ చిల్డ్రన్స్ సంస్థ నిర్మాణం చేపట్టింది. ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో అనాధ ఆశ్రమాన్ని మాజీ జెడ్పిటిసి నిరటి తన్విరాజ్, సంస్థ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శనివారం ప్రారంభించారు. అనాధ పిల్లల కోసం చేపట్టిన ఆశ్రమాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. వారికి కావలసిన సదుపాయాలతో పాటు విద్యను బోధిస్తూ ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ దండు ఇస్తారి, మాజీ ఎంపీటీసీ సంగీత సిద్దేశ్వర ముదిరాజ్ చంద్ర రెడ్డి, రాజు ముదిరాజ్ , మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మ రెడ్డి , మున్సిపల్ కౌన్సిలర్లు గోకరి సురేష్ గౌడ్, నాయకులు పారేపల్లి శ్రీనివాస్ గౌడ్, సొసైటీ చైర్మన్ దావణాకర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి.మహేందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు కోటేశ్వర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్ గౌడ్, రమేష్ యాదవ్,బిక్షపతి, గుడాల కృష్ణయ్య గౌడ్, కొడావత్. రవీందర్ నాయక్, శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఆనంద్, ప్రభాకర్ యాదవ్, జుర్కి రమేష్,నరేష్ గౌడ్ ప్రభాకర్ గౌడ్, శ్రీధర్ గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం విద్యార్థులకు అందిస్తున్న ఆహారంలో తేడా వస్తే ఉపేక్షించేది లేదు

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మహా :** ప్రతి నిత్యం విద్యార్థులకు అందిస్తున్న ఆహారంలో తేడా వస్తే ఉపేక్షించేది లేదని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హెచ్చరించారు. శనివారం ఉదయం జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, వసతి గృహ పరిసరాలను పరిశీలించి, మెస్ కమిటీ సభ్యులతో రోజువారి ఆహార పట్టిక అమలుపై వివరాలు అడిగి తెలుసుకుని, విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల పేరిట అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు తదితర సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నిత్యవసర సరుకులు వినియోగించాలని, విద్యార్థులకు వేడి భోజనం, శుద్ధమైన త్రాగునీరు అందిస్తున్నామని తెలిపారు. వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని హాస్టల్ నిర్వాహకులకు సూచనలు చేశామని పేర్కొన్నారు. వసతి గృహంలో నెలకొన్న ఇతరాత్ర సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామని వెల్లడించారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని సాయికుంటలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు సిహెచ్ దుర్గాప్రసాద్, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఎం రవీందర్, వసతి గృహ సంక్షేమ అధికారి డి చందన సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

## ఉన్నత శిఖరాలకు చేరాలంటే మత్తు పదార్థాలను వీడాలి

## సీనియర్ సివిల్ జడ్జ్ రాధిక





**రాజేంద్రనగర్, మహా ;** రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాలపై న్యాయ అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. సదస్సుకు ముఖ్యాతిథిగా రాజేంద్రనగర్ సీనియర్ సివిల్ జడ్జ్ రాధిక పాల్గొన్నారు. సీనియర్ సివిల్ జడ్జ్ రాధిక మాట్లాడుతూ మాదకద్రవ్యాల బారిన పడకుండా యువత తనను తాను ఎలా రక్షించుకోవాలో కళాశాల విద్యార్థులకు వివరించారు. మాదక ద్రవ్యాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, వాటి వల్ల కలిగే నష్టాలను ప్రభుత్వం చేపట్టే చర్యలపై విద్యార్థులకు తెలియజేశారు. రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం సమాజానికి పెను సవాల్గా మారిందన్నారు. యువత మాదక ద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. యువతలో మార్పు రావాలి. మత్తు పదార్థాలను వీడి యువత ఆరోగ్యకరంగా జీవించాలన్నారు. భవిష్యత్తు కోసం ఆలోచించాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి మాట్లాడుతూ మా కళాశాలలో మాదకద్రవ్యాలు అవగాహన సదస్సు నిర్వహించడం యువతకు మార్గ నిర్దేశం చేయడం చాలా ముఖ్యమన్నారు. మాదక దవ్యాల రహిత సమాజాన్ని నిర్మించడానికి యువత కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జ్ నీలిమ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రవీణ్ నాయక్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యాదగిరి, రాజేంద్రనగర్ ట్రాఫిక్ సిఐ, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను తప్పదోవ పట్టించడం సరికాదు..!

## బీఆర్ఎస్ చేస్తున్న వదంతులు నమ్మవద్దు..

## బీఆర్ఎస్ను హెచ్చరించిన పాండురంగ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** యూరియా కొరత అంటూ బిఆర్ఎస్ చేస్తున్న వదంతులను నమ్మవద్దు అంటూ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. రాష్ట్రంలో, నియోజకవర్గాలలో ప్రజా ప్రభుత్వంపై ప్రజలల్లో పెరుగుతున్న ఆదరణను చూసి జీర్ణించుకోలేని కొందరు నాయకులు, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నారని, రైతులు, ప్రజలు ఇలాంటి వదంతులు నమ్మవద్దని, యూరియా కొరత లేకుండా ఎప్పటికప్పుడు కేంద్రంతో సంప్రదిస్తూ, కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తెస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా, రైతులకు సరిపడా యూరియా ప్రజా ప్రభుత్వం అందిస్తుందని పాండురంగారెడ్డి వెల్లడించారు. కొందరు యూరియా లేదని, రైతులు ఇబ్బంది పడుతున్నారని గంటల కొద్దీ లైన్లలలో నిలబడుతున్నారని ప్రచార మాద్యమాలలో, సోషల్ మిడియాలో విష ప్రచారం చేయడం పట్ల మీడియా ద్వారా స్పందించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ.... ప్రతిపక్షాలకు తెలిసింది గోరంతా తెలియంది కొండంతలా వ్యవహారిస్తూ, అటు ప్రజలను, ఇటు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గం ఇంచార్జ్ సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండేలా చూసుకోవాలని అధికారులతో మాట్లాడుతున్నారని తెలిపారు. ఇలాంటి వదంతులు రైతులు నమ్మవద్దని కోరారు. రైతులకు తగినంత యూరియా ఉందన్నారు. రైతులు పట్టా పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు తీసుకుని వెళ్లి తగినంత యూరియాను తెచ్చుకోవాలని పాండురంగారెడ్డి అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి.!

## బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు జానకి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ప్రజా సమస్యలే బిజెపిని గెలిపిస్తాయని, స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలని, బల్మూరు జానకి అన్నారు. అబ్రాబాద్ మండల కేంద్రంలోని ఎంకే ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాలను, బిజెపి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్మూరు జానకి పాల్గొని మాట్లాడుతూ.. రాబోయే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలు, మన పార్టీకి అత్యంత కీలకమని, మన ప్రాంత ప్రజల ఆశలు ఆశయాలు బీజేపీ పార్టీ పైనే ఉన్నాయి. మనం ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించబోతున్నామని, ప్రతి ఇంటికి వెళ్లి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో చేసిన అభివృద్ధి పనుల గురించి వివరించాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. రాబోయే రోజుల్లో చేసే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చెప్పి మన అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించుకోవాలని అన్నారు. ప్రజలకు మనము ఎప్పుడూ అందుబాటులో ఉంటే ప్రజలంతా మన వైపు చూస్తారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటిని పరిష్కరించడానికి మనం కృషి చేసి, వారిలో ఒకరిగా కలిసిపోవాలి. నిజాయితీ నిబద్ధతతో పని చేస్తేనే ప్రజల మద్దతు లభిస్తుంది. మన గెలుపు మన పార్టీ గెలుపు, మన ప్రాంత ప్రజల గెలుపు కావాలని మనమందరం అహర్నిశలు కష్టపడి ఐక్యంగా పనిచేస్తే విజయం మనదేనని తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే మన లక్ష్యం, ఎన్నికల్లో సత్తా చాటుదాం, రానున్న రోజుల్లో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలలో పెద్ద ఎత్తున విజయం సాధించి తీరుతామని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు, మాజీ మండల అధ్యక్షులు గోలి రాజు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నోముల చంద్రయ్య గౌడ్, గాదే అశోక్, బట్టి పరమేష్, ఏలిజాల చంద్రయ్య తదితరులు పాల్గొనడం జరిగింది

# ఆదిభట్లలో అంగరంగ వైభవంగా బోనాలు

## కంఠమహేశ్వరుడికి బోనాలు సమర్పించిన మహిళలు



**రంగారెడ్డి జిల్లా మహా:** ఆదిభట్ల మున్సిపాలిటీ కేంద్రంలో గౌడ సంఘం అధ్యక్షులు పల్లె సాంబయ్య గౌడ్ ఆధ్వర్యంలో కంఠ మహేశ్వరుని బోనాలు రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఇబ్రహీం పట్నం మండలం, ఆదిభట్ల గ్రామంలో శనివారం కంఠ మహేశ్వర స్వామికి ఆడపడుచులు బోనాలు ఎత్తుకొని, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల శిగాలతో, వందలాది మంది భక్తులతో ఊరేగింపుగా బయల్దేరి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మహిళలు బోనాలను సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసి శేఖర్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్ గౌడ్, సాయిబాబా, పల్లె రజనీకాంత్, పల్లె శ్రీకాంత్, పల్లె పెద్ద శ్రీనివాస్, రఘువీర్, పల్లె నరేందర్, పాండురంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ కోరే జంగయ్య కలమ్మ, పల్లె సతీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు పల్లె శ్రీనివాస్ గౌడ్, భక్తులు, మహిళలు పాల్గొనడం జరిగింది.

# సి.ఎస్.ఆర్ నిధులను విద్యాభివృద్ధి కోసం కేటాయించాలి

## సెక్రటేరియట్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్షా సమావేశం

## హాజరైన భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి, మహా :** భూపాలపల్లి నియోజకవర్గంలో సింగరేణి, జెన్కో సంస్థల సీఎస్ఆర్ నిధులను విద్యాభివృద్ధి కోసమే కేటాయించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కోరారు. శనివారం హైదరాబాద్ లోని డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి (ప్రజా వ్యవహారాల) సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, వరంగల్ సీపీ, కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమీక్షా సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడలు, టాయిలెట్స్ తదితర అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని కోరారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక విద్యతో పాటు ఇతర నైపుణ్యాలను విద్యార్థులకు పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు.

# అంకురార్పణతో పవిత్రోత్సవాలు ప్రారంభం



**వరంగల్ మహా;** వరంగల్ నగరంలోని బట్టల బజార్ లోని శ్రీ బాలా నగర వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న పవిత్రోత్సవాలకు శనివారం అంకురార్పణ జరిగింది. ఉదయం 9 గంటలకు అంకురార్పణతో ప్రారంభమై స్వామి వారి మూల మంత్ర హవనం, స్వామి వారిని, అమ్మవారిని, రామానుజుల వారిని ఆలయంలోని ఉప దేవతలను ఆలయానికి పవిత్ర ఆరోపణ జరిపించారు. అనంతరం తీర్థ ప్రసాద గోష్ఠితో ఉదయం కార్యక్రమాలు ముగిసాయి. సాయంత్రం 6 గంటలకు శ్రీ విష్ణు సహస్రనామ సామూహిక పారాయణం, మూలమంత్ర హవన, పూర్ణాహుతి, తీర్థ ప్రసాద గోష్ఠితో కార్యక్రమములు అంత్యంత వైభవంగా ముగిసాయి. ముఖ్యంగా శ్రావణ మాసం మొదటి శనివారం సందర్భంగా ఆలయానికి భక్తులు పోటెత్తారు. అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులకు స్వామి వారి ఉచిత లడ్డూ ప్రసాదంగా అందజేసినట్లు ఆలయ ఈఓ ఎలపాటి రత్నాకర్ రెడ్డి, చైర్మన్ పరాశరం శ్రీనివాస చార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయంలోని వివిధ సేవా సమితుల సభ్యులు పాల్గొన్నారు. ఈనెల 27 ఆదివారం మూల మంత్ర హవనం, నిత్య కార్యక్రమాలు, 28 సోమవారం శ్రీ గోదా అమ్మవారి తిరు నక్షత్రం (జన్మ దినము) ఉదయం 108 కళాశాలతో స్వామి వారికి, అమ్మవారికి రామానుజులకు స్నపనం (అభిషేకం) నిర్వహించనున్నట్లు ప్రకటించారు. సాయంత్రం 6 గంటల నుంచి మహిళలచే సామూహిక కుంకుమ పూజలను నిర్వహిస్తారు. కుంకుమ పూజలకు కావలసిన సామాగ్రి సేవా సమితి నిర్వాహకులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కావున మహిళా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి పూజలో పాల్గొనాలని కోరారు.

# సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి

## బిజెపి సీనియర్ నేత గందె నవీన్ కుమార్

**వరంగల్ మహా;** భారత సైన్యం ప్రాణాలను లెక్క చేయకుండా పాకిస్తాన్ పై వీరోచితంగా పోరాడి సాధించిన విజయానికి, ఈ యుద్ధంలో వీరమరణం పొందిన వీర సైనికులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులర్పించాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని రాష్ట్ర బిజెపి సీనియర్ నేత గందె నవీన్ కుమార్ అన్నారు. శనివారం కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు కేవలం ఒక జ్ఞాపకం కాదని, 1999లో దేశ రక్షణ కోసం సైనికులు ప్రదర్శించిన అజేయ ధైర్యం, అత్యున్నత త్యాగాన్ని గుర్తుచేసే పవిత్రమైన రోజని పేర్కొన్నారు. లడఖ్ మంచు శిఖరాల పై అసాధారణమైన పరిస్థితులను అధిగమిస్తూ పోరాడి, భారతదేశ ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన మన భారత సైనికులకు హృదయపూర్వక నివాళి అర్పించాలన్నారు.




# మద్యం సేవించి వాహనాలు నడిపితే ఇక జైలుకే

## స్కూల్ బస్ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ సిఐ సుజాత

**వరంగల్ మహా;** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ముందస్తు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ ట్రాఫిక్ సిఐ సుజాత మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్ యాజమాన్యం తప్పనిసరిగా స్కూల్ బస్సు నడిపే డ్రైవర్లను వారు తాగి ఉన్నారా లేదా అని పరీక్షించాలని సూచించారు. ఇటీవల కాలంలో అధిక శాతం మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని, ఇలాంటి ప్రమాదాల నివారణకై స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగిందని వరంగల్ ట్రాఫిక్ సిఐ సుజాత తెలిపారు.

# ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి



**వరంగల్ మహా;** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని బీరన్న కుంటకు చెందిన రాజు (35) అనే వ్యక్తి చెరువులో ఉండే ప్లాస్టిక్ చెత్త, బాటిళ్లు ను సేకరిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు అదుపు తప్పి చెరువులో పడిపోయి మృతి చెందాడు. ప్రాంతవాసులు చూసి పోలీసులకు సమాచారం అందించగా, మిల్స్ కాలనీ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సంఘటనతో రాజు కుటుంబం విషాదంలో మునిగిపోయింది. స్థానికులు అధికారుల సహాయం కోరుతున్నారు.

# ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన దుబ్బ శ్రీనివాస్




**వరంగల్ మహా;** వరంగల్ నగరంలో కాశిబుగ్గ ప్రాంతంలో వివేకానంద కాలనీలో డివిఆర్ ఎక్స్పర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో స్కీం ఫర్ కెపాసిటీ బిల్డింగ్ ఇన్ టెక్స్టైల్ సెక్టార్ సౌజన్యంతో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంను ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన స్కూల్ డెవలప్మెంట్ స్కీమును అందరూ వినియోగించుకోవాలని ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని ఈ కుట్టు శిక్షణ నేర్చుకుని ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పదాలను పొంది వారి కుటుంబ పోషణకు ఉపయోగించుకోవాలని వారన్నారు ఈ శిక్షణ 45 రోజుల పాటు కొనసాగుతుందని బ్యాచ్ వరంగల్ నగరంలో ఐదు కేంద్రాల్లో ఏర్పాటు చేయడమైనది భవిష్యత్తులో కూడా అనేక కేంద్రాలు ఏర్పాటు చేసి కూడా ఈ జిల్లాల్లో ఉపాధి మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కల్పిస్తామని డివిఆర్ సంస్థ సెంట్రల్ గవర్నమెంట్ స్కిల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ కో ఆర్డినేటర్ అనూష, ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు కళావతి, ఆర్గాన్స్ సెక్రటరీ సంపూర్ణ, ధనలక్ష్మి, సెంటర్ ట్రైనర్ చిప్ప సరిత, స్వరూప, తో పాటు ఉపాధి శిక్షణ పొందే 30 మంది మహిళలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటాలే మార్గం

## ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి




**వరంగల్ మహా;** కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా పాలకుల దోపిడీ విధానాలకు వర్గ సామాజిక ఐక్య పోరాటాలే ప్రత్యామ్నాయన్ని చూపిస్తాయని ఆ దిశలో వామపక్ష కమ్యూనిస్టు సామాజిక శక్తులు ఐక్యంగా ముందుకు సాగాలని ఆ దిశలో ప్రజా ఉద్యమాల నిర్మించాలని ఎం సి పి ఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. శనివారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ నగర ప్లీనరీ సమావేశం కామ్రేడ్ ఎగ్గని మల్లికార్జున్, ఐతం నాగేష్, మలోత్ ప్రత్యూష అధ్యక్ష వర్గంగా కరిమాబాద్ మున్నూరు కాపు సంఘం భవన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ కేంద్రంలోని మతోన్మాద బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి తమ ఇష్టానుసారంగా పాలను కొనసాగిస్తూ ప్రజల ఆశలను అడియాశలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ క్రమంలో పేద మధ్యతరగతి ప్రజలపై నిత్యవసర వస్తువుల ధరల భారం విపరీతంగా పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు నిరుద్యోగం భారీగా పెరిగిపోతుందన్నారు. ప్రజల మధ్యన ఐక్యత లేకుండా కుల మత ప్రాంత విభేదాలతో రాజ్యాంగానికి వ్యతిరేకంగా మోడీ పాలన కొనసాగుతున్నదని నిర్బంధాలను ప్రయోగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో వినాశనకర విధానాలకు వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారానికి సామాజిక వర్గ పోరాటాలను ఐక్యంగా నడిపించాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉందన్నారు ఆ దిశలో ఎంసిపిఐ(యు) కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# ఏసీబీ అధికారులకు అడ్డంగా బుక్కైన రాజేంద్రనగర్ డిసి రవికుమార్


**రాజేంద్రనగర్ మహా :** రెండు లక్షల రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన డిప్యూటీ కమిషనర్ రవి కుమార్. రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏసీబీ అధికారులకు అడ్డంగా బుక్కైన డిప్యూటీ కమిషనర్ రవికుమార్. ఏసీబి అధికారులకు చుక్కలు చూపిస్తు తాను డబ్బులే తీసుకోలేదని సోదాలు చేసుకోమని చెప్పినా... చివరకు తన కారులోని బ్యాగులో రెండు లక్షల రూపాయల డబ్బులు దొరకడంతో అధికారులు ప్రశ్నిస్తున్నారు. పలు దస్తావేజులను, డిజిటల్ డేటా నగదు లావాదేవిలను పరిశీలిస్తున్నారు. అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ అధికారుల దాడులు నిర్వహించారు.



# పంట పొలాలకు సస్యరక్షణ చర్యలు వద్దు

## జిల్లా వ్యవసాయ అధికారి

**భూపాలపల్లి మహా :** జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున రైతులు రసాయనిక ఎరువులు,పురుగు మందులు, గడ్డి మందులు పంట పొలాలకు వేయవద్దని జిల్లా ఇన్చార్జి వ్యవసాయ అధికారి బాబూరావు ఒక ప్రకటనలో తెలిపారు. సస్యరక్షణ చర్యలు చేపడితే పంటలకు పోషకాలు అందవని వర్షపు నీటికి వృధా అవుతాయని రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని డిఏఓ పేర్కొన్నారు. పత్తి చేనులో నీరు నిలిచి ఉన్నట్లయితే నీటిని తక్షణమే తీసివేయాలని నీటితో పత్తి మొక్కలు ఎర్రబడే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు ఇతర సమాచారం కోసం మండల AO,AEO లను సంప్రదించాలని జిల్లా ఇన్చార్జి వ్యవసాయ అధికారి బాబురావు తెలిపారు.



# రాష్ట్ర యువజన విభాగానికి అధ్యక్షుడిగా నీలం రాజ్ కిషోర్

## నియామక పత్రాన్ని అందజేసిన పుట్ట పురుషోత్తం రావు

**వరంగల్ మహా;** మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర యువజన విభాగానికి అధ్యక్షునిగా నీలం రాజు కిషోర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇందుకు సహకారం అందించిన మున్నూరు కాపు సంఘం రాష్ట గౌరవ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, రాష్ట్ర అధ్యక్షుడు పుట్ట పురుషోత్తం రావు , ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్, మున్నూరు కాపు సంఘం వరంగల్ తూర్పు నియోజకవర్గం కోఆర్డినేటర్లు పోతు కుమార్ స్వామి, పెంచల గోపికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నీలం రాజు కిషోర్ ఎంపీ రవిచంద్ర తో పాటు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ సందర్భంగా వీరితో పాటు పలువురు ప్రముఖులు, మున్నూరు కాపు నాయకులు, నీలం రాజ్ కిషోర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా బీజేవైఎం ఆధ్వర్యంలో భారీ కాగడ ప్రదర్శన

## పాల్గొన్న జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



**వరంగల్ మహా;** కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా శనివారం వరంగల్ జిల్లా బీజేవైఎం ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తా నుండి పోచమ్మ మైదానం వరకు నిర్వహించిన కాగడాల ర్యాలీలో యువత, నగర ప్రముఖులతో కలిసి బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్గిల్ విజయ దివాస్ సందర్భంగా కాగడా ప్రదర్శన చేయడం జరిగింది. ఆనాడు పిరికిపంద పాకిస్తాన్ గుంట నక్క చర్యను భారత ఆర్మీ దీటుగా జవాబిస్తూ కార్గిల్లో విజయదుందుభి మోగించి భారత భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకుని నేటికి 26సంవత్సరాలు కావస్తున్న నేపథ్యంలో ఆ భీకర యుద్ధంలో అసువులు బాసిన భారత జవాన్లకు నివాళులర్పిస్తూ వరంగల్ చౌరస్తా నుంచి పోచమ్మ మైదాన్ జంక్షన్ వరకు భారీ కాగడ ప్రదర్శన చేస్తూ మాతృభూమి కోసం అమరులైన ప్రతి ఒక్క జవాను కు నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కుటిల రాజకీయాలు మానుకోవాలి..

- జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్
- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- కడ్తాల్ పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** రాష్ట్ర ముఖ్యమంత్రి పై చేసిన నిరాధార ఆరోపణలకు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ క్యామ రాజేష్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన నీచమైన, నిరాధార ఆరోపణలను యూత్ కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండిస్తు, పాడి కౌశిక్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని, కల్వకుర్తి నియోజకవర్గం అసెంబ్లీ ఉపాధ్యక్షులు షాబుద్దీన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోసు రవి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా, కడ్తాల్ పోలీసు స్టేషన్ లోఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్ మాట్లాడుతూ... బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన అసత్య, దుర్మార్గపు ఆరోపణలు కేవలం రాజకీయ కుళ్ళును, బీఆర్ఎస్ యొక్క దిగజారుడు సంస్కృతిని బట్టబయలు చేసిందన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకుడని, ఆయన నిజాయితీ, పారదర్శకత, ప్రజా సేవా సంకల్పం తెలంగాణ ప్రజలందరికీ తెలుసని అన్నారు.

**హీనమైన ఆరోపణలు చేయడం దివాలాకోరుతనం...**

ప్రజాసేవకు అంకితమైన నాయకుడిపై హీనమైన ఆరోపణలు చేయడం బీఆర్ఎస్ యొక్క నైతిక దివాళాకోరుతనాన్ని చాటి చెబుతోందన్నారు. పాడి కౌశిక్ రెడ్డి గతంలోనూ ఇలాంటి ఆధారరహిత ఆరోపణలతో కెసిఆర్, కేటీఆర్ మెప్పుకోసం రాష్ట్ర ప్రతిష్టతను దెబ్బ తీయడం, ప్రజలను గందరగోళానికి గురిచేయడం, రాష్ట్రంలో అశాంతిని రెచ్చగొట్టడం కోసం చేస్తున్నారనీ విమర్శించారు. ఈ ఆరోపణలకు ఒక్క సాక్ష్యం ఒక్క ఆధారం లేదని, ఇది కేవలం రాజకీయ కక్ష సాధింపు అని, ప్రజల దృష్టిని మళ్లించే దుర్మార్గపు కుట్ర రాజకీయాలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మీ దుష్ప్రచారాన్ని, మీకుటిల రాజకీయాలను గమనిస్తున్న ప్రజలందరూ తగిన బుద్ధి చెప్తారన్నారు.

**తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి బాటలో...**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి బాటలో దూసుకెళ్తోందన్నారు. ఆరు గ్యారంటీల అమలులో భాగంగా, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, కొత్త రేషన్ కార్డ్స్ మరెన్నో ప్రజల జీవన ప్రమాణాలను ఉన్నతం చేస్తున్నారన్నారు. ఈ యొక్క సంక్షేమ పథకాలను ప్రజలకు అందుతుంటే సహించలేక, బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి నీచమైన ఆరోపణలతో ప్రజలను గందరగోళానికి గురిచేయాలని చూస్తోందన్నారు. తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా యువత, ఈ కుట్రలను ఎన్నటికీ సహించరనీ తెలిపారు. ఇలాంటి అసత్య ఆరోపణలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు వెంటనే మానుకోవాలని. హెచ్చరించారు. అసత్యాలతో ఈ హీనమైన ఆరోపణలు కొనసాగిస్తే, యూత్ కాంగ్రెస్ తరపున మేము చట్టపరమైన చర్యలతో సహా అన్ని మార్గాల్లో తీవ ఇబ్బందులను బిఆర్ఎస్ ఎదురుకోవాల్సి వస్తుందని క్యామ రాజేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాను కిరణ్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆకాష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, గోసుల మల్లేష్, సందీప్, శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రిటైల్ స్థలాల్లోనూ హైదరాబాద్ టాప్

హైదరాబాద్‌లో ఇళ్లు, కార్యాలయ స్థలాలకే కాదు రిటైల్ స్పేస్‌కు కూడా డిమాండ్ అధికంగానే ఉంది. ఈ ఏడాది రెండో త్రైమాసికం (క్యూ2)లో దేశంలోనే అత్యధిక రిటైల్ స్పేస్ లీజులు మన దగ్గరే ఎక్కువగా జరిగాయి. 2025 క్యూ2లో 8 లక్షల చ.అ. స్థల లావాదేవీలు పూర్తయ్యాయని, దీంతో కలిపి ఈ ఏడాది తొలి అర్ధ సంవత్సరం (హెచ్1)లో నగరంలో 15 లక్షల చ.అ. రిటైల్ స్పేస్ లీజులు జరిగాయని కుష్మన్ అండ్ వేక్‌ఫీల్డ్ నివేదిక వెల్లడించింది. గతేడాది హెచ్1తో పోలిస్తే ఇది 11 శాతం అధికం. 2027 నాటికి నగరంలోకి 28 లక్షల చ.అ. రిటైల్ స్పేస్ సరఫరా అవుతుందని, ఇందులో వచ్చే రెండు త్రైమాసికాలంలో సుమారు 17 లక్షల చ.అ. రిటైల్ స్పేస్ వినియోగంలోకి కూడా వస్తుందని అంచనా వేసింది.

**ఫుడ్ అండ్ బేవరేజెస్, ఫ్యాషన్..**

ఫుడ్ అండ్ బేవరేజెస్(ఎఫ్అండ్‌బీ) బ్రాండ్లు ఎక్కువగా రిటైల్ స్పేస్‌ను లీజుకు తీసుకున్నాయి. ఈ విభాగం వాటా 34 శాతంగా ఉండగా.. ఫ్యాషన్ బ్రాండ్ల వాటా 14 శాతంగా ఉంది. ఈ క్యూ2లో కొత్తగా గ్రేడ్-ఏ మాల్స్ సరఫరా జరగకపోవడంతో మాల్స్‌లో వేకన్సీ రేట్ 1.85 శాతంగా ఉంది. ఇక, హై స్ట్రీట్ ప్రాంతాలలో రిటైల్ స్పేస్ అద్దెలకు ఆదరణ ఎక్కువగా ఉంది. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది జూబ్లీహిల్స్ వంటి హై స్ట్రీట్‌లో అద్దెలు 13.6 శాతం మేర పెరిగాయి. అత్తాపూర్, మదీనాగూడ, చందానగర్ ప్రాంతాల్లోనూ రిటైల్ అద్దెలు ఆశాజనకంగానే వృద్ధి చెందుతున్నాయి.



**హాట్‌స్పాట్లుగా బాచుపల్లి, కొంపల్లి**

ఈ ఏడాది రెండో త్రైమాసికం(క్యూ2)లో దేశంలోని 8 ప్రధాన నగరాలలో 22.4 లక్షల చ.అ. రిటైల్ స్పేస్ లావాదేవీలు పూర్తయ్యాయి. గతేడాది క్యూ2లో జరిగిన 23.9 లక్షల చ.అ. జరిగాయి. ఈ ఏడాది క్యూ1లో 23.7 లక్షల చ.అ.లు జరిగాయి. హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ వంటి హైస్ట్రీట్ ప్రాంతాలలో రిటైల్ స్పేస్‌కు డిమాండ్ ఎక్కువగా ఉంది. 89 శాతం లీజులు ఈ ప్రాంతాల్లోనే జరిగాయి. బాచుపల్లి, కొంపల్లి ప్రాంతాలు రిటైల్ స్పేస్‌కు హాట్ స్పాట్లుగా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ క్యూ2లో ఈ ప్రాంతాలలో 57 శాతం లీజులు జరిగాయి. అమీర్‌పేట, నిజాంపేట వంటి ప్రధాన ప్రాంతాలలో 43 శాతం రిటైల్ స్పేస్ లీజులు పూర్తయ్యాయి.

## టెక్నాలజీ అందుబాటులోకి తీసురావడమే లక్ష్యం

రిలయన్స్ రిటైల్ ఇటీవల ఎలక్ట్రోలక్స్ గ్రూప్ కన్జూమర్ డ్యూరబుల్స్ బ్రాండ్ కెల్వినేటర్ కొనుగోలు డీల్‌పై కంపెనీ రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ (ఆర్ఆర్‌వీఎల్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇషా అంబానీ స్పందించారు. కంపెనీ ఉత్పత్తుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రతి వినియోగదారుడి విభిన్న అవసరాలను తీర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

'కెల్వినేటర్ కొనుగోలు కంపెనీ అభివృద్ధికి ఒక కీలక ఘట్టాన్ని సూచిస్తుంది. ఇది భారతీయ వినియోగదారులకు నమ్మకమైన ప్రపంచ ఆవిష్కరణలను అందుబాటులోకి తీసుకురావడానికిక వీలు కల్పిస్తుంది. దానికి కంపెనీ మార్కెట్ లీడింగ్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ఎంతో తోడ్పడుతుంది' అని ఇషా చెప్పారు.

ఈ డీల్ విలువ సుమారు రూ.160 కోట్లు. దేశీయంగా అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రీమియం గృహోపకరణాల విభాగంలో కార్యకలాపాలు మరింతగా విస్తరించేందుకు రిలయన్స్ రిటైల్‌కి ఇది ఉపయోగపడనుంది. రిలయన్స్ రిటైల్ గతంలో కెల్వినేటర్ బ్రాండ్‌కి లైసెన్సు తీసుకుని, ఉపయోగించుకుంది. దీని కింద ఫ్రిజ్‌లు, ఏసీలు, వాషింగ్ మెషిన్లు మొదలైనవి అమ్ముడవుతున్నాయి.



## ఈ బుల్లి కారు.. ఇక మరింత ప్రియం

బుల్లి ఎలక్ట్రిక్ కారు 'ఎంజీ కామెట్ ఈవీ' ధరలను ఎంజీ మోటార్ మరోసారి పెంచింది. ఈ ఏడాదిలో మైక్రో ఎలక్ట్రిక్ హ్యాచ్ కారు ధరల సవరణ ఇది మూడోసారి. తాజా అప్‌డేట్‌లో రూ .15,000 వరకు పెరగడంతో, కామెట్ ఈవీ ధరలు ఇప్పుడు రూ .7.50 లక్షలు (ఎక్స్‌షోరూమ్, బ్యాటరీ కలిపి) నుండి ప్రారంభమవుతాయి. బ్యాటరీ యాజ్ ఎ సర్వీస్ (బీఏఎస్) మోడల్ కింద కామెట్ ఈవీ ధర రూ.4.99 లక్షల (ఎక్స్‌షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది.

**బ్యాటరీ అద్దెలూ పెంపు**

బీఏఎస్ మాడ్యూల్ ప్రకారం బ్యాటరీ సబ్‌స్క్రిప్షన్ ధరలను కిలోమీటరుకు రూ.2.9 నుంచి రూ.3.1కి పెంచారు. ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన సమయంలో కామెట్ ఈవీ బ్యాటరీ అద్దె కిలోమీటరుకు రూ.2.50గా ఉండేది. కామెట్ ఈవీ ఎగ్జిక్యూటివ్, ఎక్సైట్, ఎక్స్ క్లూజివ్, బ్లాక్ స్టార్మ్ ఎడిషన్ అనే నాలుగు వేరియంట్లలో లభిస్తుంది.

**ఎంజీ కామెట్ ఈవీ ఫీచర్లు.. స్పెసిఫికేషన్లు**

ధర పెరగడం మినహా కామెట్ ఈవీలో ఇతర మార్పులేమీ లేవు. ఫీచర్ల విషయానికి వస్తే, కామెట్ ఈవీ టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌తో డ్యూయల్ 10.25అంగుళాల స్క్రీన్లను కలిగి ఉంది. వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్ ప్లే, మాన్యువల్ ఏసీ, ఎలక్ట్రికల్ ఫోల్డబుల్ అవుట్‌సైడ్ రియర్ వ్యూ మిర్రర్స్, కీలెస్ ఎంట్రీ, పవర్ విండోస్, 4స్పీకర్ సౌండ్ సిస్టమ్ ఉన్నాయి. డ్యూయల్ ఫ్రంట్ ఎయిర్ బ్యాగులు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ (ఈఎస్‌సీ), నాలుగు డిస్క్ బ్రేకులు, హిల్ హోల్డ్ అసిస్ట్, ఐసోఫిక్స్ చైల్డ్ సీట్ మౌంట్స్, రివర్స్ పార్కింగ్ కెమెరా, సెన్సార్లు, ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్ వంటి ఫీచర్లు ఇందులో ఉన్నాయి. కోమెట్ ఈవీలో 17.4 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ ఉంది. ఇది వెనుక యాక్సిల్‌పై అమర్చిన ఎలక్ట్రిక్ మోటారుకు శక్తిని అందిస్తుంది. ఇది 41 బిహెచ్‌పీ, 110 ఎన్ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు ఒక్కసారి ఛార్జ్ చేస్తే 230 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. గరిష్ట వేగం గంటకు 85 కిలోమీటర్లు. 7.4 కిలోవాట్, 3.3 కిలోవాట్ల ఛార్జర్లతో 0 నుండి 100 శాతం ఛార్జ్ సమయం వరుసగా 3.5 గంటలు, ఏడు గంటలు పడుతుంది.






# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



## పత్రాలన్నీ వెంట ఉండాల్సిందే

### గ్రీన్‌కార్డ్ హోల్డర్లు సహా నాన్–సిటిజెన్స్ అందరికీ ఇదే నియమం

పాటించకుంటే జరిమానా తప్పదు.. అమెరికా ప్రభుత్వం తాజా హెచ్చరిక

**వాషింగ్టన్:** అసలు కంటే కొసరు పనే ముఖ్యమన్న తరహా లో అమెరికా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఎలాగూ వీసా నిబంధనలు, ఎయిర్‌పోర్ట్‌లో క్షుణ్ణంగా తనిఖీలు దాటుకొని అమెరికాలోకి అడుగుపెట్టినా దాదాపు ప్రతి ఒక్క అమెరికాయేతర వ్యక్తులంతా ఎక్కడ పడితే అక్కడ అధికారులు అడిగే అన్ని రకాల డాక్యుమెంట్లను చూపించాల్సిందేనని ట్రంప్ సర్కార్ హెచ్చరించింది. ఈ మేరకు అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్స్(సీబీపీ) విభాగం హెచ్చరికలు జారీచేసింది. గ్రీన్‌కార్డ్ సాధించిన వ్యక్తులు సహా అమెరికా పౌరసత్వం పొందని వారంతా నిరంతరం తమ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను తమ వెంటేసుకుని తిరగాల్సిందేనని సీబీపీ పే ర్కొంది. అధికారులు అడిగినప్పుడు చూపించకపోతే జరిమానా ముప్పు తప్పదని, కొన్ని సార్లు అత్యల్పస్థాయి నేరాభియోగాలను సైతం ఎదుర్కో వాల్సిఉంటుందని సీబీపీ హెచ్చరించింది. 18 ఏళ్లు, ఆపైబడిన వారందరికీ ఇదే నియమం వర్తించనుంది. దీంతో విద్య, ఉద్యోగాల కోసం వచ్చే భారతీ యులు, వారి వెంట వచ్చే కుటుంబసభ్యులు, చిన్నారులకు కొత్త సమస్య వచ్చిపడింది. సినిమా, షాపింగ్, పార్క్, హోటల్, ఆస్పత్రి, రైల్వేస్టేషన్.. ఇలా ఎక్కడికి వెళ్లినా ముఖ్యమైన రిజిస్ట్రేషన్ పత్రా లు పట్టుకెళ్లడమంటే ఎంతో ఇబ్బందితో కూడిన వ్యవహారం. అక్రమంగా వలస వచ్చారని ఏ క్షణాన ఎవరిపై అనుమానం వచ్చినా వెంటనే అధికారులు సోదాలు, తనిఖీలుచేసేందుకు వీలుగా విదేశీయు లకు ఈ అడ్వైజరీని జారీచేసినట్లు సీబీపీ తెలిపింది.



# పాలస్తీనాకు మద్దతుగా ఫ్రాన్స్

### పాలస్తీనాను దేశంగా గుర్తిస్తామన్న మాక్రాన్ .. మాక్రాన్ తీరుపై అమెరికా, ఇజ్రాయెల్ ఆగ్రహం

**పారిస్:** ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ పాలస్తీనాకు మద్దతుగా నిలిచారు. ఆ దేశ సార్వభౌమత్వాన్ని ఫ్రాన్స్ గుర్తిస్తుందని మాక్రాన్ చెప్పారు. ఈ విషయాన్ని సెప్టెంబర్‌లో జరిగే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో అధికారికంగా ప్రకటిస్తానన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. గాజాలో యుద్ధం ఆగిపోవడం, అక్కడి జనాభాను ఆకలి నుంచి రక్షించడమే ప్రస్తుతం మన ముందున్న అత్యవసర కర్తవ్యమని పేర్కొన్నారు. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులు జరిగిన వెంటనే ఆయన ఇజ్రాయెల్‌కు మద్దతు ఇచ్చారు. యూదు వ్యతిరేకతను ఖండించారు. ఆ తరువాతి కాలంలో గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం, రానురాను పెరిగిన సంక్షోభం పట్ల ఆయన తీవ్ర నిరాశ చెందారు. పాలస్తీనాను ఒక దేశంగా గుర్తిస్తామని గతంలో పలుమార్లు చెప్పిన ఆయన.. తాజాగా పునరుద్ఘాటించారు.

**నిర్లక్ష్యపూరిత నిర్ణయం: అమెరికా**

పాలస్తీనా పట్ల ఫ్రాన్స్ తీరును అమెరికా, ఇజ్రాయెల్ తీవ్రంగా ఖండించాయి. ఇది హమాస్ ప్రచారానికి ఉపయో గపడే నిర్లక్ష్య పూరిత నిర్ణయ మని విదేశాంగ మంత్రి మార్కో రూబి యో అన్నారు. "యూ ఎన్ జనరల్ అసెంబ్లీలో పాలస్తీనా రాజ్యాన్ని గు ర్తించాలనే మాక్రాన్ ప్ర ణాళికను అమెరికా తిరస్కరిస్తుంది. ఈ నిర్లక్ష్య నిర్ణయం హమా స్ ప్రచా రానికి ఉపయో గపడుతుంది. శాంతిని దెబ్బ తీస్తుంది" అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

**ఫ్రాన్స్ తీరు సిగ్గుచేటు: ఇజ్రాయెల్**

ఇక మాక్రాన్ ప్రకటనపై ఇజ్రాయెల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పాలస్తీనాను గుర్తించడమంటే ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడమేనని, ఇది ఇజ్రాయెల్ అస్తిత్వానికి ముప్పు కలిగిస్తుందని ప్రధాని బెంజమిన్ నెతాన్యాహూ అన్నారు. గాజా ఇజ్రాయెల్‌ను నిర్మూలించే లాంచ్ ప్యాడ్ అవుతుందని, దాని పక్కన శాంతియుతంగా జీవించలేమని తెలిపారు. ఫ్రాన్స్ నిర్ణయం సిగ్గుచేటని ఇజ్రాయెల్ ఉప ప్రధాని యారివ్ లెవిన్ అన్నారు. అది ఫ్రెంచ్ చరిత్రపై ఒక నల్ల మచ్చని, ఉగ్రవాదానికి నేరుగా సహాయమందించడమని చెప్పారు. తాము ఆక్రమించిన వెస్ట్ బ్యాంక్‌కు ఇజ్రాయెల్ సార్వభౌమత్వాన్ని వర్తింపజేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.



**స్వాగతించిన హమాస్..**

ఫ్రాన్స్ ప్రకటనను పాలస్తీనియన్ అథారిటీ సీనియర్ అధికారి హుస్సేన్ అల్-షేక్ స్వాగతించారు. ఇది అంతర్జాతీయ చట్టాల పట్ల ఫ్రాన్స్ నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. పాలస్తీనా ప్రజల స్వయం నిర్ణయాధికార హక్కులకు, రాజ్య స్థాపనకు మద్దతివ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాలస్తీనా గుర్తింపు విషయంలో ప్రపంచంలోని అన్ని దేశాలు, యూరోపియన్ దేశాలు ఫ్రాన్స్‌ను అనుసరించాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఇక చాలు.. గాజాలో పని ముగించండి


గాజాలో చేపట్టిన మిలిటరీ ఆపరేషన్‌ను ఉధృతం చేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇజ్రాయెల్‌ను కోరారు. అమెరికా ప్రతిపాదించిన కాల్పుల విరమణ ప్రతిపాదనను హమాస్ సంస్థ తిరస్కరించింది. ఈ పరిణామంతో రగిలిపోయిన ట్రంప్.. ఆ సంస్థ కథ ముగించాల్సిందేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. స్కాట్లాండ్ పర్యటనకు వెళ్లే ముందు ట్రంప్ మాట్లాడుతూ.. "మా ప్రతిపాదనే తిరస్కరిస్తారా?. వాళ్లకు(హమాస్) ఒప్పందం చేసుకోవాలనే ఆలోచన నిజంగా లేనట్లు ఉంది. వాళ్లు చావాలనుకుంటున్నారేమో. గాజాలో దాడులను ఉధృతం చేయండి. ప్రక్షాళన చేయండి" అంటూ ఇజ్రాయెల్‌ను ఉద్దేశించి పిలుపు ఇచ్చారాయన. హమాస్ ఒప్పందానికి సిద్ధంగా లేదు. ఎందుకంటే వారు శాంతికి కాకుండా హింసకు కట్టుబడి ఉన్నారు. ఇప్పుడు చివరి బంధీల వద్దకు వచ్చాం. వాళ్లు ఒప్పందం చేయాలనుకోవడం లేదు. వాళ్లను వేటాడాల్సిందే అని ట్రంప్ అన్నారు. ట్రంప్ తరఫున పశ్చిమాసియా దౌత్యవేత్త స్టీవ్ విట్కాఫ్.. ఇజ్రాయెల్ హమాస్ చర్చల నుంచి వెనక్కి తగ్గుతున్నట్లు ప్రకటించారు. ఆ మరుసటిరోజే ట్రంప్ విరుచుకుపడడం గమనార్హం. విట్కాఫ్ ప్రకారం.. ప్రస్తుతానికి ఈ చర్చల నుంచి అమెరికా వెనక్కి తగ్గుతోంది. శాంతి ఒప్పందం పట్ల హమాస్ అంతగా ఆసక్తి చూపించడం లేదు. కొత్త వ్యూహం కోసం దోహా నుంచి తిరిగి వాషింగ్టన్ వెళ్తునట్లు తెలిపారాయన. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మాట్లాడుతూ.. హమాస్ పాలనను ముగించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు పరిశీలిస్తున్నామని తెలిపారు. అయితే.. హమాస్ నేత బాసెమ్ నైమ్ మాత్రం, చర్చలు నిర్మాణాత్మకంగా జరిగాయి అని పేర్కొన్నారు. విట్కాఫ్ వ్యాఖ్యలు కేవలం ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఒత్తిడి కలిగించేందుకు చేసినవని విమర్శించారు. మరోవైపు.. మధ్యవర్తులు ఖతార్, ఈజిప్ట్ కూడా చర్చలు సానుకూలంగానే సాగుతున్నట్లు చెబుతున్నాయి. చర్చల్లో కొంత పురోగతి సాధించామని, చర్చలు నిలిపివేయడం సాధారణ ప్రక్రియ అని, అమెరికాతో కలిసి కాల్పుల విరమణ కోసం కోసం ప్రయత్నం కొనసాగిస్తామని చెప్పారు. ఇక.. గాజాలో మానవతా సంక్షోభం తీవ్ర స్థాయికి చేరుకుంది. ఆహార కొరత, బాలలలో పోషకాహార లోపం, వందల మంది ఆకలితో మరణించడం లాంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. UNICEF, UNRWA వంటి సంస్థలు తక్షణ సహాయం అవసరం అని హెచ్చరిస్తున్నాయి. ఇజ్రాయెల్ మాత్రం ఆహారం సరిపడా పంపించామని, ఐరాసనే సరైన పంపిణీ చేయడం లేదని ఆరోపిస్తోంది.




## హెచ్‌ఐవీకి సూదిమందు ఆమోదించిన ఈయూ

**లండన్:** హెచ్‌ఐవీ/ఎయిడ్స్‌ను అడ్డుకునే సూదిమందు 'లెనకపవిర్'కు యూరోపియన్ యూనియన్ (ఈయూ)కు చెందిన మెడిసిన్స్ ఏజెన్సీ ఆమోదం తెలిపింది. ఏడాదిలో రెండు పర్యాయాలు తీసుకునే ఈ ఔషధం వైరస్ వ్యాప్తిని నివారించడంలో సాయపడుతుందని పేర్కొంది. యూరప్‌లో దీనిని యెయ్‌టువో అనే పేరుతో గిలియడ్ సైన్సెస్ విక్రయాలు జరుపుతుంది. దీంతో ఈయూలోని 27 సభ్య దేశాలతోపాటు ఐస్‌ల్యాండ్, నార్వే, లీచిన్‌స్టెయిన్‌ల్లోనూ ఇది అందుబాటులోకి వస్తుంది. లెనకపవిర్‌తో హెచ్‌ఐవీ బాధిత మహిళలు, పురుషులకు చికిత్స చేయగా 100 శాతం ప్రభావవంతంగా పనిచేసినట్లు గతేడాది చేపట్టిన అధ్యయనంలో తేలింది. హెచ్‌ఐవీ మహమ్మారిని తరిమికొట్టడంలో లెనకపిర్ కీలక మలుపుగా మారనుందని ఐరాస ఎయిడ్స్ ఏజెన్సీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విన్నీ తెలిపారు. జూన్‌లో అమెరికా ప్రభుత్వ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ సైతం లెనకపవిర్‌ను ఆమోదించింది.

ఐరాస ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా హెచ్‌ఐవీ వైరస్ నివారణలో లెనకపవిర్ ఎంతో సహాయకారికానుందని పేర్కొంది. ఒకసారి ఈ సూది మందు తీసుకుంటే ఆరు నెల్లపాటు హెచ్‌ఐవీ సోకకుండా ఆపగలుగుతుంది. కాగా, లెనకపవిర్‌ను తక్కువ ధరలో హెచ్‌ఐవీ కేసులు తీవ్రంగా ఉండే ఆఫ్రికా, ఆసియా, కరీబియన్ ప్రాంతాల్లోని 120 పేద దేశాలకు సరఫరా చేస్తామని గిలియడ్ సైన్సెస్ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా 4 కోట్ల హెచ్‌ఐవీ బాధితులుండగా 2024లో సుమారు 6.30 లక్షల మంది చనిపోయినట్లు అంచనా.



# సినీ నిర్మాత, హీరోను చెప్పుతో కొట్టిన నటి..

బాలీవుడ్ నటుడు, నిర్మాత మాన్ సింగ్‌ను నటి రుచి గుజ్జర్ చెప్పుతో కొట్టింది. 'సో లాంగ్ వ్యాలీ' అనే హిందీ చిత్రాన్ని మాన్ సింగ్ దర్శకత్వం వహించడంతో పాటు ఆయనే నిర్మాతగా ఉన్నారు. ఆపై ఇదే చిత్రంలో కీలక పాత్రలో నటించారు. జులై 25న చిత్ర యూనిట్‌తో కలిసి ముంబైలోని సినీపోలిస్ థియేటర్‌కు మాన్ సింగ్ వచ్చారు. ఆ సమయంలో నటి రుచి గుజ్జర్ ఆవేశంతో తనకు చెల్లించాల్సిన డబ్బు ఇవ్వాలంటూ చెప్పుతో కొట్టింది. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది.





నిర్మాత, నటుడు మాన్ సింగ్ తనకు రూ. 25 లక్షలు బాకీ ఉన్నాడని రుచి గుజ్జర్ పేర్కొంది. ఆ డబ్బు ఇవ్వాలంటూ అతనిపై చెప్పుతో దాడి చేసింది. ఈ క్రమంలో చెప్పు దాడి నుంచి తప్పించుకునేందుకు ఆయన ప్రయత్నం చేయగా.. ఆమెను నిలువరించేందుకు చిత్ర సహ నిర్మాత కరణ్ అడ్డుపడ్డాడు. ఆ చిత్ర నిర్మాతలు గాడిదలపై కూర్చున్నట్లు చిత్రీకరించబడిని కొన్ని ప్లకార్డులను ఆమె ప్రదర్శించింది. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. చాలా కాలంగా తనకు ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వకుండా తనను ఇబ్బంది పెడుతున్నాడని మాన్ సింగ్‌పై పోలీసులకు రుచి గుజ్జర్ ఫిర్యాదు చేసింది. మ్యూజిక్ ఆల్బమ్‌లకు సంబంధించి తనకు రావాల్సిన రెమ్యునరేషన్ కోసం ఆమె ఇలా చేయాల్సి వచ్చినట్లు తెలుస్తోంది. నటి రుచి గుజ్జర్ ప్రధానంగా మోడలింగ్, మ్యూజిక్ వీడియోల ద్వారా బాలీవుడ్‌లో గుర్తింపు పొందింది. కొన్ని ప్రైవేట్ వీడియో సాంగ్స్‌లో నటించిన ఆమెకు పాపులారిటీ వచ్చింది. 2023 మిస్ హర్యానాగా నిలిచిన ఈ బ్యూటీ ఈ ఏడాది మే నెలలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సందడి చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ ఫొటోతో కూడిన నెక్లెస్ ధరించి అందరినీ ఆకర్షించే ప్రయత్నం చేసింది.




## ఓటీటీలోకి వచ్చిన శరత్ బాబు కొడుకు సినిమా

సీనియర్ నటుడు శరత్ బాబు కొడుకు ఆయుష్ తేజ్ హీరోగా నటించిన సినిమా 'దక్ష'. హారర్ థ్రిల్లర్ స్టోరీతో తీసిన ఈ చిత్రం రెండేళ్ల క్రితం థియేటర్లలో రిలీజ్ కాగా.. ఇప్పుడు పెద్దగా హడావుడి లేకుండానే ఓటీటీలో అందుబాటులోకి వచ్చింది. తల్లాడ శ్రీనివాస్ నిర్మించిన ఈ మూవీకి వివేకానంద విక్రాంత్ దర్శకత్వం వహించారు. 2023 ఆగస్టు 25న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా.. తాజాగా శుక్రవారం(జూలై 25) నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలోకి వచ్చేసింది. కాకపోతే అద్దె పద్ధతిలో అందుబాటులో ఉంది. ఆసక్తి ఉంటే దీనిపై ఓ లుక్కేయొచ్చు. 'దక్ష' స్టోరీ విషయానికొస్తే.. ఆరుగురు స్నేహితులు ఓ గెస్ట్ హౌస్‌లో పార్టీ చేసుకుంటూ 'చాసర్' అనే గేమ్ ఆడతారు. గేమ్ ఓడిపోయిన వారు చనిపోతారని తెలుసుకుంటారు. మరి చివరకు ఏమైంది? ఎవరు బతికారు అనేదే మిగతా స్టోరీ. ఈ మూవీనే కాదు ఈ వారం చాలా తెలుగు స్ట్రెయిట్, డబ్బింగ్ చిత్రాలు కూడా ఓటీటీలోకి వచ్చాయి. వాటిలో 'రోంత్' అనే పోలీస్ డ్రామా హాట్‌స్టార్‌లో.. షో టైమ్, మార్గన్ మూవీస్ అమెజాన్ ప్రైమ్ ఓటీటీలో.. సోలో బాయ్, సారథి చిత్రాలు ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్నాయి. వీటిలో రోంత్, షో టైమ్, మార్గన్ కచ్చితంగా చూసే లిస్టులో ఉంటాయి.



## రూ.200 కోట్ల కలెక్షన్స్‌తో దూసుకెళ్తున్న సైయారా..

బాలీవుడ్ మొత్తం ఇప్పుడు సైయారా జపం చేస్తోంది. ఎక్కడ చూసినా ఈ చిన్న సినిమా గురించే చర్చిస్తున్నారు. విడుదలై వారం రోజులు దాటినా..జనాలు ఈ సినిమాను మర్చిపోవడం లేదు. బాక్సాఫీస్ కలెక్షన్స్ రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. వారం రోజుల్లో ఈ చిత్రం రూ. 200 కోట్లకు పైగా వసూళ్లను సాధించి.. బడా హీరోల పేరిట ఉన్న రికార్డులను కొల్లగొడుతోంది. అహన్ పాండే, అనీత్ పడ్డా హీరోహీరోయిన్లు నటించిన ఈ చిత్రానికి మోహిత్ సూరి దర్శకత్వం వహించాడు. ఈ నెల 18న ఎలాంటి అంచనాలు లేకుండా కేవలం 800 థియేటర్స్‌లో మాత్రమే విడుదలైంది. తొలి రోజే బ్లాక్ బస్టర్ హిట్ టాక్ సంపాదించుకుంది. ఫలితంగా రెండో రోజు నుంచి ఈ సినిమా వసూళ్లు పుంజుకున్నాయి. ఎనిమిది రోజుల్లో రూ. 200 కోట్ల వరకు వసూళ్లను సాధించింది. ఇటీవల బాలీవుడ్‌లో విడుదలైన అన్ని చిత్రాల్లో ఇదే అత్యధిక కలెక్షన్స్. ఖాన్ సినిమాలు సైతం ఈ స్థాయిలో కలెక్షన్స్‌ని రాబట్టడం లేదు. ఆమిర్ ఖాన్ 'సితారే జమీన్ పర్ (164 కోట్లు), అజయ్ దేవ్‌గన్ రైడ్ 2 (173 కోట్లు) చిత్రాలకు మించిన కలెక్షన్స్‌ని రాబట్టి.. అత్యధిక వసూళ్ల సాధించిన డెబ్యూ ఫిల్మ్‌గా రికార్డెకెక్కింది. సినిమాకు హిట్ టాక్ రావడంతో థియేటర్స్ సంఖ్య కూడా భారీగా పెరిగింది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 2000 థియేటర్స్‌లో ఈ సినిమా ప్రదర్శితం అవుతోంది. సైయారా కథ విషయానికొస్తే.. వాణి బత్రా (అనీత్ పడ్డా) ఓ రైటర్. కాలేజీలో తన సీనియర్ అయిన మహేశ్ అయ్యర్‌ని ప్రేమించి, ఇంట్లో వాళ్లకి చెప్పి పెళ్లికి కూడా ఒప్పిస్తుంది. కానీ చివరి నిమిషంలో అతను హ్యాండ్ ఇస్తాడు. ఆరు నెలల వరకు వాణి ఆ డిప్రెషన్‌లోనే ఉంటుంది. తర్వాత ఓ కంపెనీలో ఉద్యోగంలో చేరుతుంది. అదే రోజు ఆమె జీవితంలోకి క్రిష్ కపూర్ (అహన్ పాండే) వస్తాడు. తానో సింగర్. అవకాశాల కోసం తిరుగుతుంటారు. వాణితో కలిసి ఓ పాట కోసం పని చేస్తారు. ఈ క్రమంలో ఇద్దరు ప్రేమలో పడిపోతారు. అదే సమయంలో వాణి జీవితంలోకి మళ్లీ మహేశ్ అయ్యర్ వస్తాడు. ఆ తర్వాత ఏం జరిగింది. ఈ ఇద్దరిలో వాణి ఎవరికి దగ్గరైంది అనేదే మిగతా కథ.

## తరచు బరువు తగ్గి, పెరగడం వెనుక కారణం అదే.. : విద్యా బాలన్

నిర్భయమైన వైఖరి స్వీయ వ్యక్తీకరణకు పేరుగాంచిన విద్యాబాలన్, నటన, గ్లామర్‌ల కలబోతగా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటున్నారు. దక్షిణాది నటి సిల్క్ స్మిత జీవిత కథ ఆధారంగా రూపొందిన డర్టీ పిక్చర్ ద్వారా సౌత్ ప్రేక్షకల ప్రశంసలూ దక్కించుకున్న విద్యాబాలన్‌కు తరచుగా ఎదురయే విమర్శ, లేదా సలహా ఏదైనా ఉందంటే అది ఆమె ఓవర్ వెయిట్ గురించి మాత్రమే. గతంలోనూ కొన్నిసార్లు బరువు పెరిగి తగ్గి, పెరిగి...మార్పులకు గురవుతున్న విద్యాబాలన్... ఇటీవల కొన్ని ఇంటర్వ్యూల సందర్భంగా తన శరీరపు బరువు విషయంలో సంవత్సరాలుగా తనపై వచ్చిన విమర్శల నేపథ్యంలో ఈ సమస్యను అధిగమించడానికి తాను పడిన వ్యయ ప్రయాసల్ని ఆమె వెల్లడించింది. ' నేనొక సిగ్గుపడని ఆశావాదిని నాకు చాలా ఆత్మవిశ్వాసం ఉంది. బరువు తగ్గడానికి నేను చేయని పోరాటం లేదు. నిజాయితీగా చెప్పాలంటే, ఆ విషయానికి వస్తే నాలో ఏ తప్పు లేదని నేను అనుకుంటున్నాను అంటుందామె. బరువుపై విమర్శలను చూసి బెదిరిపోని ఆమె మనస్తత్వం, విమర్శలను తట్టుకోవడానికి సినీరంగంలో కొనసాగడానికి సహాయపడిందని ఆమె అభిప్రాయపడుతోంది. "ఆ వైఖరి నాకు సహాయపడింది. నేను ప్రధాన పాత్రలు పోషించడం కొనసాగించాను ఎలాంటి అభద్రతాభావాలు నన్ను ఎప్పుడూ వెనక్కి నెట్టలేదు' అంటూ ఓవర్ వెయిట్ అనే సమస్యను జయించడానికి ఆత్మవిశ్వాసం ఎంత అవసరమో చెప్పకనే చెబుతుందామె.

'నా జీవితాంతం, నేను సన్నగా మారడానికి ప్రయత్నించాను. తీవ్రమైన ఆహార నియమాలు పాటించాను. అన్ని రకాల వ్యాయామాలను చేశాను. కొన్నిసార్లు బరువు తగ్గాను, కానీ మళ్లీ తిరిగి బరువు పెరిగిపోయేదాన్ని.' అంటూ గుర్తు చేసుకుంది. ఇటీవల బాగా వెయిట్ లాస్ అయి స్లిమ్ గా కనపడుతున్న విద్యాబాలన్...ఈ సంవత్సరం ప్రారంభంలో చెన్నైకి చెందిన పోషకాహార సంస్థ తో కనెక్ట్ అయినప్పుడు తన సమస్య ఏమిటో తనకి అర్థం అయిందని చెప్పింది. 'వారు నాకు, 'మీది కొవ్వు కాదు, అది ఇన్‌ఫ్లమేషన్' అని చెప్పారు. అది నా విషయంలో గేమ్–ఛేంజర్ గా పనిచేసింది అని ఆమె వివరించింది తాను స్వతహాగా శాఖాహారిని అని కూరగాయలు తింటున్నా కూడా బరువు పెరగడానికి కారణం ఈ సంస్థను కలిసిన తర్వాత తనకు అర్థమైందని అంటోంది. " అన్ని కూరగాయలు ఆరోగ్యకరమైనవని మనం అనుకుంటాము, కానీ అది నిజం కాదు. మీ శరీరానికి ఏది సరైనదో మీరు అర్థం చేసుకోవాలి. మరొకరికి పనికొచ్చేది మీకు పనికి రాకపోవచ్చు. అదే విధంగా పాలకూర సొరకాయ వంటి కొన్ని నాకు సరిపోవని నాకు అంతకు ముందు తెలియదు" అంటూ వెల్లడించింది. ఆత్మవిశ్వాసం అద్దం నుంచి రాదు అది లోపలి నుంచి వస్తుంది అని అంటున్న విద్య... దీర్ఘకాలంగా తాను చేస్తున్న బరువుపై పోరాటంలో సరైన సక్సెస్‌నే సాధించారని చెప్పొచ్చు. ప్రస్తుతం ఆమె తన ఆహారంలో 'ఇన్‌ఫ్లమేషన్‌ను తొలగించే' విధానాన్ని అవలంబించింది, శరీర బరువు త్వరగా తగ్గించగలిగింది. అవగాహనతో కూడిన ఈ విజయం ఇకపైనా కొనసాగిస్తుందని ఆమె అభిమానులు ఆశించవచ్చు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com